నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 15-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 172 | పేజీలు: 4 | వెల: రూ.1/-

పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వింత పోకడ

- రేపటి రోజు సంతకం కూడా ఈ రోజే హాజరు రిజిస్టార్ లో సంతకం.
- ఆగస్టు 15 తారీకు హాజరు రిజిస్టార్ లో సంతకం చేసిన అ డాక్టరు సీతా మహాలక్ష్మి.

4

అతిధికి నీడేది?

-నిర్వహణ లోపంతో భవనాలు నిరుపయోగం

-వైకాపా పాలనలో పట్టించుకోని వైనం

5

పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

- జాతీయ జెండా ఆవిష్కరించనున్న ప్రధాని మోడీ
- 6వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం
- ఢిల్లీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం

న్యూఢిల్లీ,ఆగస్ట్14(నిజం చెపుతాం న్యూస్)

78వ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు ఢిల్లీలోని ఎర్రకోట ముస్తాబయ్యింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం అందింది. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది.

ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్య వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా దేశ రాజధాని ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాల్లో తనిఖీలు తీవ్రమయ్యాయి. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు అసౌకర్యానికి

గురవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అడ్వైజరీ జారీచేసింది. 'స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విమానాశ్రయంలో భద్రతతో పాటు సంబంధిత తనిఖీలు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన భద్రతా తనిఖీలు పూర్తి చేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రయాణికులను కోరుతున్నాం' అని ఇండిగో పేర్కొంది. మరోవైపు ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ తనిఖీలతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. దీనిపై ముందుగా ఎలాంటి సమాచారం లేదని పోస్టులు పెడుతున్నారు. తాను కూడా ఈ రద్దీలో చిక్కుకు పోయినట్లు ఎడల్‌వీస్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా వెల్లడించారు. సిబ్బంది సహకారంతో సమయానికే విమానం ఎక్కినట్లు తెలిపారు. ప్రయాణికుల ఆందోళన వేళ.. ఢిల్లీ విమానాశ్రయం స్పందించింది. ఆగస్టు 15 వేళ అదనపు తనిఖీల వల్లే అధిక సమయం పడుతోందని తెలిపింది. ప్రయాణికుల బాధ అర్థమవుతోందని, అసౌకర్యానికి చింతిస్తున్నామని వెల్లడించింది.

నేడు సీతారామకు ప్రారంభోత్సవం

- సిఎం చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ
- వైరాలో భారీ రైతు సభ..చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్14 (నిజం చెపుతాం న్యూస్)

జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారరంభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. ÷నాగా... రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్?ల వద్ద మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్‌ను మంత్రులు ప్రారంభించారు. అలాగే ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులు రుణ విముక్తి కానున్నారు. సీతారమ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణాలను మాఫీ చేయనున్నారు. మూడో విడతగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను వైరాలో సీఎం విడుదల చేనున్నారు. దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.

కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

- కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం కొరవడింది
- నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు
- మాజీమంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్14నిజం చెపుతాం న్యూస్

కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో.. ప్లలెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? అని కేటీఆర్ నిలదీశారు.

ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

- హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం
- నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,ఆగస్ట్14నిజం చెపుతాం న్యూస్

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరోవైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్లు కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి లైన్ క్లీయర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

టిటిడి ఛైర్మన్ పదవికి పెరుగుతున్న పోటీ

- టిడిపిలో ఎక్కువ మంది దృష్టి దీనిపైనే
- త్వరగా నిర్ణయం తీసుకోలేక పోతున్న బాబు

అమరావతి,ఆగస్ట్14 నిజం చెపుతాం న్యూస్)



ఎపిలో టిడిపి కూటమి ప్రభుత్వంలోకి రావడంతో ఇంతకాలం పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ఆశలు పెరిగాయి. నామినేటెడ్ పదవుల పంపిణీ కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో చంద్రబాబు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేరు. అందుకే పదవుల పందేరం ఇంకా ఒక కొలిక్కి రావడం లేదు. మూడు పార్టీల్లో ఆశావహులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో, ఏ పదవి ఎవరికివ్వాలనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఒక పక్క సామాజిక న్యాయం పాటిస్తూనే, ప్రాంతాల ప్రాధాన్యాలు కూడా చూసుకోవాల్సి ఉంటుంది. కీలక పదవులు ఇప్పటికే కొన్ని ఉత్తరాంధ్రకు దక్కాయి. అయితే మరిన్ని పదవులు కట్టబెట్టడం ద్వారా ఉత్తరాంధ్రలో సైకిల్ స్పీడ్ ని ఇంకా పెంచాలన్నదే టీడీపీ పెద్దల వ్యూహం అని అంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి చాలా ప్రతిష్టాత్మకమైనది. ఈ పదవి కోసం ఎంతోమంది ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే భక్తితో పాటు, బలమైన సంకల్పం ఉన్నవారే తిరుమల అభివృద్ధికి కృషి చేయగలరు. దీనిని రాజకీయ పదవిగా చూడడానికి లేదు. అలాంటి ఈ పదవి.. ఎపుడూ ఉత్తరాంధ్ర జిల్లాలకు దక్కలేదు. గోదావరి జిల్లాల దాకానే వచ్చి ఆగిపోయింది. ఈసారి అయినా ఉత్తరాంధ్రకు దక్కుతుందా అన్నచర్చకు తెర లేస్తోంది. ఈ కీలక పదవి కోసం టీడీపీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఏపీ అధ్యక్షుడు కిమిడి కళా వెంకట్రావు పేరు పరిశీలనలో ఉందని వార్తలు వస్తున్నాయి. ఆయన 1983 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. టీడీపీలో సీనియర్ నేతగా ఉన్నారు. ఈసారి గెలిచి మంత్రి అవుదామని అనుకున్నారు. కానీ అది జరగలేదు. దాంతో ఆయనకు ఈ పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. బీసీ కాపు నేతగా ఉన్న కళాకు ఈ పదవిని ఇవ్వడం ద్వారా, ఉత్తరాంధ్రలో మరింత పట్టు సాధించవచ్చునని, రానున్న కాలంలో విజయనగరం జిల్లా రాజకీయాల్లో కూడా, టీడీపీ మరింత పటిష్టం అవుతుందని, ఆ పార్టీ పెద్దలు భావిస్తున్నారు. అలాగే, టీటీడీ బోర్డు మెంబర్ పదవిని, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కి ఇస్తారని మరో ప్రచారం సాగుతోంది. ఆయన కూడా మంత్రి పదవిని ఆశించారు. బలమైన బీసీ నేతగా ఉన్నారు. అలాగే, ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కి, ఎస్టీ చైర్మన్ పదవి ఇస్తారని కూడా ప్రచారంలో ఉంది.

ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి
- పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి
- పీడకలను మిగిల్చిన దేశ విభజన
- స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ,ఆగస్ట్14(నిజం చెపుతాం న్యూస్)

దేశం కోసం త్యాగాలు చేసిన వారికి సెల్యూట్ చేస్తున్నానని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు పాల్గొన్న వారి కలలు సాకారం కావాలన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌ను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె దేశ ప్రజలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశం స్వాతంత్యం÷-ర కోసం ప్రతి ఒక్క వర్గం పోరాటం చేసిందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని చెప్పారు. ఎందరెందరో సమరయోధుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిందని, భగత్ సింగ్, చంద్రశేఖర్, ఆజాద్, సుఖదేవ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నిరుపమానమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. ఆగస్టు 14వ తేదీన దేశ విభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు ఇదని, విభజన సమయంలో వేలాది మంది బలవంతంగా దేశం విడిచివెళ్లారని, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటి ట్రాజెడీని స్ఫురణకు తెచ్చుకుని, సమష్టిగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని అన్నారు. రాజ్యాంగ విలువలతో భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు మానవ జాతి చూసిన అతిపెద్ద ఎన్నికల కసరత్తు అని పేర్కొన్నారు. విజయవంతంగా ఎన్నికలను నిర్వహించడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేస్తుందన్నారు. ఎన్నికలు శక్తివంతమైన ప్రజాస్వామ్యాన్ని ప్రస్ఫుటం చేశాయని.. ఎన్నికలు సజావుగా నిర్వహించిన ఈసీకి అభినందనలు తెలిపారు. ఎండ వేడిని తట్టుకొని ఓటర్లకు సహకారం అందించిన అధికారులు, భద్రతా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో త్రివర్ణాన్ని ఆవిష్కరించడం ఉత్కంఠభరితమైన అనుభూతిని కలిగిస్తోంద న్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి దేశం సిద్ధమవు తున్నం దుకు నేను సంతోషిస్తున్నానన్నారు. త్రివర్ణ రంగుల జెండా ఎగురవేయడం ఎల్లప్పుడూ మన హృదయాలను పులకింపజేస్తుందన్నారు. దేశవ్యాప్త ఉద్యమంగా జరిగిన స్వాతంత్య పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయన్నారు. గిరిజనుల్లో తిల్కా మాంఝీ, బిర్సా ముండా, లక్ష్మణ్ నాయక్ తదితరుల త్యాగాలకు ఇప్పుడు ప్రశంసలు దక్కుతున్నాయన్నారు. బిర్సా ముండా జన్మదినాన్ని దేశం జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. వచ్చే ఏడాది ఆయన 150వ జయంతి వేడుకలు జాతీయ పునరుజ్జీవనానికి ఆయన చేసిన కృషిని మరింత గౌరవించే అవకాశంగా ఉంటుందని పేర్కొన్నారు. దేశం విభజన భయాందోళనలను గుర్తుచేసుకునే రోజు ఆగస్టు 14న విభజన్ విభిషిక స్మృతి దివస్‌ను పాటిస్తున్నదని.. దేశ విభజనతో లక్షలాది మంది వలసల వెళ్లారని, లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు.

మిర్యాలగూడలో హిందూ సంఘాల కాగడాల ర్యాలీ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 14 (నిజం చెపుతాం)

మిర్యాలగూడలో హిందూ సంఘాలు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కాగడాల ర్యాలీ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, పౌరులు పాల్గొని నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, పలు విద్యార్థి సంఘాల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

మిర్యాలగూడ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగరవేయనున్న నల్లమోతు భాస్కరరావు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 14 (నిజం చెపుతాం)

15-8-2024 (గురువారం) నాడు ఉదయం 8 గంటలకులి.. మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం నందు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా.. మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కలదుకావున బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, విధ్యార్థులు, పార్టీ అనుబంధ సంఘ %డ% నియోజకవర్గ స్థాయి వివిధ అసోసియేషన్ల నాయకులు మరియు ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సకాలములో హాజరు కాగలరు

గ్రామ సమస్యలపై ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన ఫ్రెండ్స్ ఫరెవర్ యూత్

అడవిదేవులపల్లి:ఆగస్టు14(నిజం న్యూస్)

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పలు కాలనీలలో, పలు వీధుల్లో, మరియు గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఫ్రెండ్స్ ఫరెవర్ యూత్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. మురుగు కాలువల నిర్వహణ మరియు వాటితో వచ్చే విష దోమల వలన విష జ్వరాల బారిన పడుతున్నారని, అదేవిధంగా వీధి కుక్కల బెడద కూడా ఎక్కువగా ఉందని అన్నారు. అలాగే మరికొన్ని వీధుల్లో వీధి దీపాలు, వెలగడం లేదని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొన్నారు. ఇట్టి సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవోకి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫరెవర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సింగారం మాజీ సర్పంచ్ బాలలింగయ్యకు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

రాజాపేట,ఆగస్టు14(నిజం చెపుతాం)

రాజపేట మండలం సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వంపు బాలలింగయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాలలింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి.వారి కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులుమహేందర్ గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యదేచ్ఛగా అక్రమ ఇసుక దందా

- **ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇష్టం వచ్చినంత ఇసుక రవాణా**
- **చెక్ డాం సమీపంలో అక్రమ ఇసుక తవ్వకంతో మనిషి లోతు భారీ గుంతలు**
- **రెవెన్యూ,పోలీస్ అధికారుల వ్యవహారం పట్ల రైతుల అసహనం**

రాజాపేట ఆగస్టు 14 (నిజం చెపుతాం)

రాజాపేట మండలంలో పోలీసులు రెవెన్యూ అధికారుల వ్యవహారంతో అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా కొనసాగుతోంది. బుధవారం కుర్రారం గ్రామం వాగు నుండి ఒక ట్రాక్టర్ కు నాలుగు ట్రిప్పుల ఇసుక అనుమతి రెవెన్యూ అధికారుల నుండి పొంది మూడు ట్రాక్టర్లు ఒక డోజరు సుమారు 20 మంది కూలీలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇష్టం వచ్చినంత ఇసుక రవాణా దొంగ వ్యాపారం చేసేవాళ్లు చేస్తూనే ఉన్నారు. రైతుల నుండి ఈ విషయం తెలిసిన వెంటనే వాగు వద్దకు వెళ్లి పరిశీలించగా మనిషి లోతులో భారీ గుంతలు అక్రమ ఇసుక రవాణాతో వాగులో ఏర్పడడంతోపాటు పూర్తిగా చెక్ డ్యామ్ సమీపంలో ఇసుక రవాణా చేయడంతో చెక్ డాం ఏ సమయంలోనైనా కూలిపోయే ప్రమాదం నెలకొంది. మూడు ట్రాక్టర్లు 20 మంది కూలీలు ఒక డోజర్ తో భారీ ఇసుక దందా కొనసాగిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం ను జర్నలిస్టులు పోలీసులకు రెవెన్యూ అధికారులకు వీడియో ఫోటోలు ఆధారాలతో పంపినప్పటికీ స్పందన లేదు. దీంతో అక్రమ ఇసుక దందా చేసేవారికి మరింత బలం చేకూరింది. అక్రమ ఇసుక దందాపై కుర్రారం గ్రామస్తులు రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులు రెవెన్యూ అధికారుల నిజాయితీ పట్ల శంకించారు. జర్నలిస్టులు పంపిన వీడియోలు ఫోటోల ఆధారంగా వాల్టా చట్టం కేసు నమోదు చేసి నిజాయితీని నిరూపించుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఆధారాలతో ఫిర్యాదు చేయనున్నట్లు కుర్రారం గ్రామ రైతులు హెచ్చరిస్తున్నారు.

బిజెపి ఆధ్వర్యంలో తిరంగా జనగణ గీతాలాపన

మునుగోడు ఆగస్టు 14 (నిజం చెబుతాం): మునుగోడు మండల కేంద్రంలో తిరంగ యాత్ర భాగంగా ఈ రోజు జనగణ గీతా లాపన కార్యక్రమం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరిస్తూ పార్టీలకతీతంగా దేశ రక్షణ కొరకు మేము సైతం ప్రతి ఇంటిపై మూడు రంగుల త్రివర్ణ పతాకం ఎగరాలంటూ ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుని విద్యార్థులతో జనగణమన గీతా లాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, నకరెకంటి లింగస్వామి,సీనియార్ నాయకులు వేదాంతం గోపి నాథ్, కంభంపాటి నర్సింహ్మ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెగదాల లింగస్వామి,అక్కెన పల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షులువీరమల్ల సురేష్, కర్నాటి లింగయ్య,మేరెడ్డి వెంకట్ రెడ్డి,ఏర్పల క్రాంతి కుమార్, మేక మాధవ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్,ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రమేష్,నరేష్, శ్రీను, శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు...

ఎమ్మెల్యే సహకారంతో వీధిలైట్లు పంపిణీ

మునుగోడు ఆగస్టు14 (నిజం చెబుతాం): మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో కిష్టాపురం గ్రామంలో వీధిలైట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రమేష్, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, బోయ సురేష్, మునుకుంట రాములు, మునుకుంట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు...

సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

చౌటుప్పల్,ఆగస్టు14 (నిజంచెపుతాం)

చౌటుప్పల్ మండల కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ఆధ్వర్యంలో కర్నాటి స్వప్న అనిల్ గార్ల కుమారుడు ఐషాన్ రాజా సహాయార్థంతో (గౌరీ ఫౌండేషన్ హైదరాబాద్) చౌటుప్పల్ చుట్టూరా ఉన్న 50 మంది కండరాల క్షీణత, వెన్నుముక తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగ బాధితులకు బుధవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చౌటుప్పల్ ఏసిపి పి. మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఒక్కొక్కరికి 2000/-వేల రూపాయల విలువైన నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ మాట్లాడుతూ కండరాల క్షణిత మరియు వెన్నుముక వైకల్యం తో బాధపడుతున్న బాధితుల సమస్యలు వివరించారు.తదుపరి ఏసిపి మాట్లాడుతూ కండరాల క్షణిత, వెన్నెముక వైకల్యం తో బాధపడుతున్న బాధితులు ధైర్యం కోల్పోవద్దని, సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. ఎవరైనా వివక్షత చూపిన మీకున్న సమస్యలు తెలియపరిస్తే తగిన చర్యలు తీసుకుంటానని అలాగే వచ్చే నెలలో నా వంతు సహాయంగా సరుకులు ఇప్పిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిలివేరు శ్రీనివాస్, వీరయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గొంగిడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి..సట్టు తిరుమలేష్

రాజపేట,ఆగస్టు 14(నిజంచెపుతాం) ఈనెల 16 న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ లు తెలిపారు.బుధవారం వారు బీఆర్ఎస్ శ్రేణులతో కలిపి మీడియా సమావేశం రాజపేటలో నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ రాజాపేట గాంధీ చౌరస్తాలో జరిగే జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని,పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, బెలిదే వీరేశం, పల్లె సంతోష్, ఎర్ర గోకుల జస్వంత్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్

రాజాపేట,ఆగస్టు14(నిజంచెపుతాం) రాజపేట మండలం రఘునాథపురం గ్రామనికి చెందిన కీసర బాల్ నర్స్ ఇటీవల అనారోగ్యంతో మరణించినగా బుధవారం వారి కుటుంబ సభ్యులను, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, పరామర్శించి రూ 5000 ఆర్థిక సాయంఅందజేశారు. కార్యక్రమంలో బల్ల మురళి,కట్కం గణేష్,డొంకెన భాస్కర్,కలకుంట్ల సంపత్,కీసరి బాలరాజు, దికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మా బీసీల వాటా మాకే - -బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్ అన్న బీమోజి నాగార్జునచారి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 14 (నిజం చెపుతాం). జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో న్యాయబద్ధమైన వాటా దక్కాలని బీసీలకు సంబంధించిన అనేకమైన అంశాలతో వ్రాసిన మాజీ బిసి కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ రచన లిమా వాటా మాకే పుస్తక ఆవిష్కరణ మిర్యాలగూడ శాంతి నగర్ లో పుస్తక ఆవిష్కరణ చేసిన బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్ అన్న భీమోజీ నాగార్జున చారి ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుడిపాటి కోటయ్య, మాట్లాడుతూ సమ వాటా కోసం బీసీల పోరు ఆగదని తెలియజేస్తూ రాష్ట్రాలలో ఎక్కడ చూసినా బీసీ నినాదం ఉన్నదని రాబోయే రోజులలో బీసీ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియజేశారు పుస్తకం లో భాగంగా దాసరాజు జయరాజు, పట్టాభి, పందిరి వేణు, నాగేందర్, లక్ష్మణ్, భీమార్జున్, శోభన్ బాబు, మల్లయ్య.. తదితరులు పాల్గొన్నారు..

భూ చట్టాలపై న్యాయ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని సిసిఎల్ఏ కు లేఖ రాసిన బీసీ నేత జూకంటి

రాజాపేట,ఆగస్టు14(నిజంచెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో ధరణి సమస్యల పరిష్కారం కోసం భూ చట్టాల న్యాయ నిపుణులతో కమిటీ ఏర్పాటుచేసి దేశంలోని 18 రాష్ట్రాల్లో అమలవుతున్న ఆర్ ఓ ఆర్ చట్టాలను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ 2024 ముసాయిదా చట్టం తీసుకువచ్చి ఆగస్టు 2 నుండి 23వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ పలు సూచనలు చేస్తూ బుధవారం సిసిఎల్ఏ కమిషనర్ కార్యాలయానికి మెయిల్ ద్వారా లేక పంపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జమాబంది నిర్వహణ లేకపోవడం మూలంగా భూ రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. జమాబంది నిర్వహణకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని , అదేవిధంగా ధరణికి ఎక్కన్నటువంటి భూములను నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన ఆర్ ఓ ఆర్ ముసాయిదాచట్టంపై జిల్లాల వారీగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ హాస్టల్ లలో ఎమ్మెల్యేలు, అధికారులు బసచేయాలి....బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 14 (నిజం చెపుతాం)

రాష్ట్రంలోని సాంఘీక సంక్షేమ, గిరిజన,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖల వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు మెరుగుపరచాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ పేర్కొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం నియమించిన ప్రత్యేక అధికారులు,స్థానిక ఎమ్మెల్యే లు సంక్షేమ వసతి గృహాలను తరచుగా సందర్శించి వారానికి ఒకసారి అక్కడ బస చేసి అక్కడి ఇబ్బందులను,అవసరమైన వసతుల గురించి తెలుసుకోవాలని కోరారు.వసతి గృహాల నిర్వహణను మెరుగుపరచడంతోపాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. వసతి గృహాల విద్యార్థుల చదువులు మరింతగా మెరుగుపరచేందుకు అవసరమైన చోట ట్యూటర్లను ఏర్పాటు చేయాలని, చదువుల పట్ల విద్యార్థులకు శ్రద్ధ పెరిగేలా చూడాలని బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ తెలిపారు.

మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు-డి.ఎస్.పి మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 14(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణ ప్రజలకు మరియు మీడియా మిత్రులకి తెలియజేయునది ఏమనగా! మన మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ (గ్రౌండ్) నందు తేదీ: 15.08.2024 నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలోని స్టాండింగ్ గాంధీ విగ్రహం నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు, మిర్యాలగూడ టు టౌన్ పోలీస్ స్టేషన్ ముందు నుండి మున్సిపల్ ఆఫీస్ రోడ్ వరకు, రైతు బజార్ నుండి ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ వరకు, ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ రోడ్ నుండి టాకా రోడ్ (ఓల్డ్ ఏపీజీవీబీ బ్యాంక్) వరకు, మున్సిపల్ ఆఫీస్ నుండి టాకా రోడ్ వరకు మరియు ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ పక్కన గల ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ముందు రోడ్ లలో (ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ చుట్టూ) ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కలవు. కావున పట్టణవాసులు మరియు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని మనవి.

యాదగిరిగుట్టలో హర్ ఘర్ తిరంగా యాత్ర

యాదగిరిగుట్ట,ఆగస్టు14(నిజంచెపుతాం)ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో హారా ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని.మాట్లాడుతూ హర్ ఘర్ తీరంగా దేశంలో ప్రతి ప్రాంతం లో నిర్వహించడం జరుతుందని యాదగిరిగుట్ట పట్టణం లో పాలుపంచుకోవడం అదృష్టమని అన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం విశ్వగురు కన్నునదని, ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూస్తుందని,రాన్నున కాలం మొత్తం భారత దేశందేఅని అన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితం వల్ల వచ్చిందని మన దేశ స్వాతంత్ర సమరయోధులను ఎప్పటికీ మర్చిపోవద్దు అన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శులు ఆకుల చంద్రమౌళి ,జెల్లా భాను చందర్, బోడ బుచ్చి బాబు,వాల్మీకి అజయ్ సురేష్ ,ఆకుల దేవేందర్తదితరులుతదితరులు పాల్గొన్నారు.

నేడే ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోనున్న ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్

చౌటుప్పల్,ఆగస్టు14 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ట్రాఫిక్ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ 2022 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం అందించే ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైయ్యారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నేడు గోల్కొండ పోర్ట్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్ అందుకోనున్నారు. శ్రీనివాస్ 1989 కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి హెడ్ కానిస్టేబుల్ గా భువనగిరి డివిజన్లో ఎస్సి ఏఎస్ఐ గా విధులు నిర్వహించారు.గత సంవత్సరం ఎస్సి నుంచి బదిలీపై ట్రాఫిక్ లోకి వచ్చారు.చౌటుప్పల్ ట్రాఫిక్ ఏఎస్ఐ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు.ఎస్సి ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న సమయంలో చేసిన సేవలకు గాను అనేక రివార్డులు,ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆయన సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరం గాను ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైనాడు.ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తనకు అవార్డు ఇస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగంలో బాధ్యతగా విధులు నిర్వహించినందుకు ఇలాంటి అవార్డులు వచ్చినప్పుడు మరింత బాధ్యత పెంచుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ లో చేరిన రాచకొండ శ్రీనివాస్

సూర్యాపేట్ ఆగస్టు 14 నిజ%శీ% చెపుతా%శీ% న్యూస్

జిల్లా ఆర్యవైశ్య సంఘం జాయింట్ సెక్రటరీ, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ సీనియర్ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ , గండూరి రమేష్, యలగందుల సాయినేత, ఇస్రార్, మల్సూరు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కోదాడలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు-

కోదాడ నియోజకవర్గ అభివృద్ధి మల్లయ్య యాదవ్ తోనే సాధ్యం–

కోదాడ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంది మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్–

కోదాడ, ఆగస్టు 14 (నిజం చెపుతాం)

కోదాడ నియోజకవర్గ అభివృద్ధి మల్లయ్య యాదవ్ తోనే సాధ్యం అని కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి మాట్లాడారు.మల్లయ్య యాదవ్ ఎమ్మెల్యే గా ఉండి గత ఐదేళ్లు అండగా నిలిచారన్నారు.మల్లయ్య యాదవ్ ను ఎమ్మెల్యే గా గెలిపించుకుందాం అన్నారు.ఈ సందర్భంగా రంగా థియేటర్ సెంటర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇమ్రాన్. కర్ల సుందర్ బాబు, కాసాని మల్లయ్య గౌడ్, మాదాల ఉపేందర్,గంధం మల్లయ్య, సంగిశెట్టి గోపాల్, సుంకర అభి నాయుడు, రామినేని సత్యనారాయణ, సాదిక్, తో పాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ఎలిమినేటి అభినయ్ కు ఓటు వేసి గెలిపించాలి

ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట్ ఆగస్టు 14 నిజం చెపుతా%శీ %యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మరియు ఇతర పదవులకు ఎన్నికలు జరుగున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా పోటీ చేస్తున్న సూర్యాపేట 15 వ వార్డు కౌన్సిలర్ యువ నాయకులు ఎలిమినేటి అభినయ్ కు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన యువజన కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ కి వెన్నెముక వంటిదని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు గా ఎన్ డి తివారీ, సంజయ్ గాంధీ వంటి నాయకులు పనిచేశారని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి యూత్ కాంగ్రెస్ తో విడదీయరాని అనుబంధం వుందని అన్నారు. 1978 లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వి. హనుమంతరావు, ఉపాధ్యక్షులు గా నారా చంద్రబాబు నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గా కెసిఆర్ పనిచేసిన సమయంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి గా పనిచేశారని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ పట్ల నమ్మకం, విధేయత, సిద్దాంతం పట్ల అవగాహన కలిగి వుంటారని అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు యూత్ కాంగ్రెస్ సభ్యులుగా చేరవచ్చని అన్నారు. యూత్ కాంగ్రెస్ లో వంద సభ్యత్వాలు చేర్పించిన వారికి యాక్టివ్ మెంబర్ గా గుర్తింపు ఇస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే సమయంలో యాక్టివ్ మెంబర్ లకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు యూత్ కాంగ్రెస్ కు ప్రాణం పోశారని అన్నారు. సోషల్ మీడియా లో పార్టి మరియు ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్టీలో సభ్యత్వ నమోదు కోసం గ్రామాలలో విద్యావంతులు, మేధావులను కలవాలని, తటస్థంగా వుండేవారిని పార్టీ లో చేరేవిధంగా ప్రోత్సహించాలని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి యూత్ కాంగ్రెస్ కు ముప్పై వేల మందికి సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ ఆన్ లైన్ లో వుంటుందని చేరే వారి వివరాలతో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. సూర్యాపేట జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడ ఎలిమినేటి అభినయ్ కి మద్దతు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ బైరు శైలేందర్, అనంతుల యాదగిరి, బచ్చలకూరి శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నెల్లుట్ల లింగస్వామి, గండూరి రమేష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద నాల్ పవర్

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 14 నిజం చెప్పుతాం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఆసుపత్రిలోని గదులను, స్టోర్ రూములను కలియ తిరుగుతూ పరిశీలించడంతో పాటు రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వ ఉన్న రూములో రికార్డులను పరిశీలించి ఎంత స్టాకు ఉందో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చిందని ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం ఆగిపోయిన విషయం జిల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు. ఆస్పత్రిలో రక్త పరీక్షలకు వచ్చే రోగాల నుండి సేకరించిన నమూనాలను జిల్లా ఆస్పత్రికి వాహనంపై తీసుకు వెళ్లాల్సి ఉండగా ద్విచక్ర వాహనంపై తీసుకు వెళుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని అట్టి విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆయన వెంట ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, తహసిల్దార్ కంటమయ్య, ఎంపీడీవో శేషు కుమార్, ఎంఈవో బోయిన లింగయ్య, ఆస్పత్రి సిబ్బంది, ఎంపీడీవో, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జెండా పండగలో ఉత్సాహంగా పాల్గొనాలి

సూర్యాపేట ఆగస్ట్ 14 నిజం చెపుతా%శీ% న్యూస్

జాతీయ సమైక్యతను కాపాడటం మనందరి బాధ్యతలి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన నివాసంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావుప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు కోరారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా.. సూర్యాపేట లోని తమ నివాసంలో సంకినేని వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా..

సూర్యాపేట ఆగస్టు 14 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలి నిర్వహించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు .... భరతమాత వేషధారణలో వున్న చిన్నారితో కలిసి జాతీయ జెండా పండుగలో పాల్గొన్నారు... బిజెపి నాయకులు పట్టణంలో జాతీయ జెండాలను చేత బూని బారీ ర్యాలి నిర్వహించారు.....

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో తిరంగా యాత్రలి

తిరంగా యాత్రలో పాల్గొన్న సంకినేని వెంకటేశ్వరరావు

సూర్యాపేట్ ఆగస్టు 14 నిజం చెపుతా%శీ% న్యూస్

హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ నుండి నుండి కుడ కుడ రోడ్డు, కొత్త బస్టా%శీ%డ్, గాంధీ విగ్రహం, శంకర్ విలాస్ సెంటర్ నుండి రైతు బజార్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండాలు చేతబూని భరతమాత వేషధారణతో జాతీయ జెండా పట్టుకొని చైతన్య రథంపై నిలుచొని ఉన్న అమ్మాయితో మరియు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జాతీయ జెండాలు చేత బూని తిరంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాలీలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొని బాబు జగ్జీవన్ రావ్, మహాత్మా జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం సంకినేని మాట్లాడుతూ

మువ్వెన్నెల జెండా మెరిసింది సూర్యాపేట లో తిరంగా మురిసింది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తీరంగ అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలని ముఖ్య ఉద్దేశంతో ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భారతదేశ స్వాతంత్ర్యం గర్వం మరియు దీక్షిత్ భారత్ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు ....స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలందరూ తమ తమ ఇండ్లపై కార్యాలయాలపై గర్వంగా జాతీయ జెండాను ప్రదర్శించి ఒక పెద్ద పండగ లాగా జరుపుకోవాలని కోరారు.... ముఖ్యంగా భారతీయులందరూ ఐక్యతతో, జాతీయ భావంతో ఉండి ఎందరో త్యాగాలు చేసిన ఈ స్వాతంత్రం ను కాపాడుకోవాలని అన్నారు.... కొందరు కుట్రలతో కుతంత్రాలతో ఉగ్రవాదులు అరాచకాలు విధ్వంసాలు చేసి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని దానిని దేశ ప్రజలంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.... ఈ దేశ స్వాతంత్రం లో ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి పోరాటం చేసిన వారందరినీ స్మరించుకొని జాతీయ భావం పెంపొందించుకొని వారి మార్గంలో మనం ప్రయాణించి భారత్ పట్ల నిబద్ధత తో ఉండి మన దేశాన్ని రక్షించుకోవాలని కోరారు....

విద్యతోపాటు పర్యావరణం గురించి అవగాహన కల్పించడం అభినందనీయ

సూర్యాపేట్ ఆగస్టు 14 నిజం చెపుతాం న్యూస్ లి

సి.జి.ఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఔషధ మొక్కల పంపిణీ

పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ సూర్యాపేట

సూర్యాపేట జిల్లా ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాలలో బుధవారం స్కూల్ ఎర్త్ క్లబ్ – యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు విద్య తోపాటు పర్యావరణం గురించి మొక్కల గురించి పరిచయం చేయడం పిల్లల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.భావి తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉంది. ప్రతి పిల్లవానికి మొక్కలపై అవగాహన కలిగి ఉండాలని ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. .అనంతరం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివాల్యూవేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి మాట్లాడుతూ మనం మట్టి,గాలి, నీరు కు నిత్యం సంబందం కలిగి ఉన్నాం. ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు.సూర్యాపేట జిల్లాలోని జడ్పీ బాలుర పాఠశాలలో యాభై ఔషద మొక్కలు పాఠశాల ప్రధానోపాధ్యారాలు గోలీ పద్మ లకు అందజేశారు.పాఠశాల ప్రాంగణంలో యంగ్ ఎర్త్ లీడర్ సభ్యులు మెడిసినల్ గార్డెన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో డిఎస్ఓ దేవరాజ్, ఎస్ ఓ ఎర్రంశెట్టి రాంబాబు, సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్, జన్య ఫౌండేషన్ మేనేజర్ శివకుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివకుమార్, చైతన్య మహిళా సాధికారత జిల్లా ఇంచార్జ్, పాఠశాల మెంటార్ ఉపాధ్యాయులు విశ్వజ్ఞ చారి,లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పటల్ కి వచ్చే వారికి రోగ నిర్ధారణ పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలి

సీజనల్ వ్యాధులు ప్రభలకుండ జాగ్రతలు తీసుకోవాలిలి

వైద్యులు అందుబాటులో ఉండాలి లి

సూర్యాపేట్ ఆగస్టు 14 నిజం చెపుతా%శీ% న్యూస్

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే వారికి రోగ నిర్ధారణ పరీక్షలు చేసిన తదుపరి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సూర్యాపేట లోని ప్రభత్వ జనరల్ హాస్పిటల్ ని సందర్శించి డాక్టర్లతో సీజనల్ వ్యాధులపై , రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వహణపై ,ఫార్మసి స్టోర్ , బ్లడ్ బ్యాంక్ కేంద్ర నిర్వహణపై , ఓ పి, ఐ పి సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.విషజ్వరాలు ఎక్కవ మొత్తంలో నమోదు అవుతున్న సమయం కాబట్టి వైద్యులు అలాగే సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, ఏమైనా అవసరం ఉంటే అదనపు బెడ్లు ఏర్పాటు చేసుకోవాలని,హాస్పిటల్ కి వచ్చే వారికి నాణ్యమైన మెడిసిన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఏమైనా అవసరం ఉంటే వెంటనే తనకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు.

తదుపరి బ్లడ్ బ్యాంక్, రోగ నిర్ధారణ కేంద్రాలు, జనరల్ వార్డులు,ఎమర్జెన్సీ వార్డులను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సమావేశం లో హాస్పిటల్ సూపరిటిడెంట్ డాక్టర్ శ్రీకాంత్, రెసిడెన్సీ మెడికల్ అధికారి డాక్టర్ జనార్దన్,డాక్టర్ గిరిధర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ తరుణి, జూనియర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వింత పోకడ.

- రేపటి రోజు సంతకం కూడా ఈ రోజే హాజరు రిజిస్టార్ లో సంతకం.
- ఆగస్టు 15 తారీకు హాజరు రిజిస్టార్ లో సంతకం చేసిన .
- డాక్టరు సీతా మహాలక్ష్మి .



నేరేడు చర్ల 14(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో వైద్యాధికారిఒకరోజు ముందుగానే డ్యూటీకి హాజరైనట్టుగా రేపటి రోజు కూడా ఈరోజు ప్రభుత్వ హాజరు రిజిస్టర్ లోసంతకం పెట్టింది ఒక ప్రభుత్వ వైద్య అధికారి అయ్యుండి ప్రభుత్వ హాస్పిటల్లో ఆగస్టు 15 తారీకున రిజిస్టార్ లో ఉద్యోగానికి హాజరైనట్టు సంతకం చేశారు పెంచికల్ దిన్న ప్రభుత్వ హాస్పిటల్ లో ఆగస్టు 14 వ తారీకు డ్యూటీ కి వచ్చి రేపు పంద్రాగస్టు అని తెలిసి కూడా ఒకరోజు ముందే డ్యూటీకి హాజరైనట్లు సంతకం చేసుకోవటమేనకాల అంతర్యం ఏమిటి హాస్పటల్ వేరే సిబ్బంది కూడా తామే ఆబ్సెంట్ వేస్తూ రెడ్ హ్యాండెడ్గా రిజిస్టర్లు నమోదు చేసింది.

ప్రభుత్వ వైద్య అధికారి సీతామాలక్ష్మిపై గతంలో ఆమెపై చానా ఆరోపణలు వచ్చాయి విధులకు సరిగ్గా రాకుండా హాస్పిటల్స్ సిబ్బందిని బెదిరిస్తూ గతంలో రాజకీయ నాయకులతో కూడా గొడవ జరిగిందని పెంచికల్ దిన్న గ్రామంలో వైద్య సదుపాయాలు సరిగ్గా చూసుకోక పోవటం గ్రామం మొత్తం వర్షాలకు జ్వరాలు వస్తే సరిగ్గా ఓపిలు చూడకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ప్రభుత్వ వైద్య అధికారి రోగులకు సరిగా మందులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందనిగ్రామస్తులు ఆరోపణ చేశారు.పై అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రభుత్వ అధికారిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరారు.

ఆర్ఎంపీ పీఎంపీలకు బతుకు భరోసా కల్పించాలి

కార్పొరేట్ హాస్పిటల్ లో క్యాష్ లెస్ వైద్య సౌకర్యం కల్పించాలి

20 ఏళ్ల అనుభవం ఉన్నవారికి సర్టిఫికెట్స్ అందజేయాలి

–ఆర్ఎంపీ పీఎంపీల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న

సూర్యాపేట్ ఆగస్టు14 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేటలి ఏ రకమైన గుర్తింపు లేకుండా బతుకుతున్న గ్రామీణ వైద్యులకు బతుకు భరోసా కల్పించాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జీవివి ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం బతుకు భరోసా సూర్యాపేట జిల్లా 12వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత 60 ఏళ్లుగా గ్రామీణ, పట్టణ, మురికివాడలలో అనుభవ పూర్వకంగానే తాము ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.గ్రామీణ వైద్యులకు కార్పొరేట్ హాస్పటల్ లో రూ.10 లక్షల క్యాష్ లెస్ వైద్య సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. 20 ఏళ్ల అనుభవం ఉన్న ఆర్ఎంపీలకు సర్టిఫికెట్స్ ఇచ్చి భరోసా కల్పించాలన్నారు. గ్రామీణ వైద్యులపై ఎన్ఎంసీ, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖల దాడులను నిరవధికంగా నిరోధించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి స్థాయికి మించిన వైద్యం చేసేవారికి తమ సంఘం సహకరించదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తాము రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందిస్తామని తెలిపారు. దశాబ్ద కాలంగా గుర్తింపు లేకుండా వైద్య సేవలు అందిస్తున్న తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు, సర్టిఫికెట్లు జారీ చేయుటకు అధ్యయనం చేయాలని ప్రసార మాధ్యమాల ద్వారా అధికారులను ఆదేశించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసునూరి సత్యనారాయణ, కోశాధికారి ఎండి గఫార్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనరసయ్య, సూర్యాపేట జిల్లా సహా అధ్యక్షులు షేక్. రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి రాజేందర్,కోశాధికారి జేరిపోతుల లక్ష్మణ్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గూకంటి రాజబాబు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుప్పాల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేరిణి నృత్య ప్రదర్శనలో వాసిగాంచిన రాజ్ కుమార్

సూర్యపేట ఆగస్టు 14 నిజం చెపుతా%శీ% న్యూస్

భారతరత్న ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ కేంద్ర యువ పురస్కార అవార్డు గ్రహీత సూర్యాపేట వాసి పేరిణి రాజకుమారును శ్రీ జ్ఞాన సరస్వతి సంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక జిల్లా బాల భవన్ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కళా వేదిక నిర్వాహకులు జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, సామాజికవేత్త గాయకులు గుండా రమేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మన వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకమైన పేరిని నాట్యంలో చిన్న వయసులోనే అత్యంత ప్రతిభ కనబరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రశంసలు పురస్కారాలు పొందడం మన భానుపు రికే గర్వకారణమని సన్మాన గ్రహీత పేరిణి రాజకుమారును అభినందించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తన జీవితం కళలకే అంకితం అని గురువుల, సాంస్కృతిక సంస్థల తోడ్పాటుతో కళారంగానికి మరింత సేవలందిస్తానని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అతిథులుగా బాల భవన్ పర్యవేక్షకురాలు బి రాధాకృష్ణారెడ్డి, విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్, పట్టణ కేంద్రంలోని వివిధ సాంస్కృతిక సంస్థల అధ్యక్షులు జీ పుల్లయ్య జి గోవిందరావు ఆంజనేయులు పవన్ మరియు రాము పాల్గొనగా ఈ కార్యక్రమంలో తదనంతరం వర్ధమాన గాయకులు సరిత, సుజాత, సత్యం, అబ్రహం సినీ చిత్ర గీతాలతో ఆహుతులను అలరించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

600 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్

- పార్టీ కడువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డిలు

సూర్యాపేట్ జిల్లా ఆగస్టు 14 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట: చివ్వెంల మండల పరిధిలోని మోదిన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన 600 మంది కార్యకర్తలతో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి లు పార్టీ కడువా కాప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. అంతకుముందు మోది పురం నుండి నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిల్ పై భారీ ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ యువత ఉన్నత చదువులు చదివిన వారికి పెద్ద పీట వేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో ఎంతోమంది యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రోత్సాహించాలని గుర్తు చేశారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. పార్టీలో పాత నాయకులను ఐక్యం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన సగర ప్రసాద్కు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యువత భారీగా సభ్యత్వాలు తీసుకొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయం భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, చత్రు నాయక్, నాయకులు కొడితల వెంకన్న, బోళ్ల రమణమ్మ, మస్తాన్, కన్నం జానయ్య, ఎల్లా చారి, చెరుకు సుధాకర్, చీము వీరయ్య, చీమ సుధాకర్, భూక్య సైదా, పరిసయ్య, చిన్న వెంకన్న, శాంతి, నాగరాణి తో తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ భవనానికి రూ.5 లక్షలు విరాళం ప్రకటించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పార్వతీపురం, ఆగస్టు 14(నిజం చెపుతాం ప్రతినిధి) : సాలూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు భోజనం అందించేందుకు మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. బుధవారం సాలూరు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పేదలు ఆకలితో అలమటించరాదనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది పేదల పట్ల మహత్తర కార్యక్రమం అని ఆమె పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా పేదలకు ఆహారం అందించే కార్యక్రమం జరగలేదని, ముఖ్యమంత్రి భాద్యతలు చేపట్టిన మొదటి రోజే అన్న క్యాంటీన్ ల పునరుద్ధరణనకు సంతకం చేశారని ఆమె తెలిపారు. రూ.5లకే భోజనం అందిస్తున్నామని ఆమె తెలిపారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా మరేదైనా పండుగ సందర్భాలలో అన్న క్యాంటీన్ లలో ఆహారాన్ని అందించి సోదరభావంతో ఆనందకరమైన క్షణాలను పంచుకోవాలని ఆమె ప్రజలను కోరారు. స్థల గుర్తింపు కారణంగా సాలూరులో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం కొన్ని రోజులు ఆలస్యమవుతుందని ఆమె తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ ప్రసన్న, మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, ఇతర అధికారులు, అనధికారికులు హాజరయ్యారు.

శ్రీ సత్య సాయి జిల్లా,హిందూపురం: మునిసిపల్ ఎంప్లాయిస్, సచివాలయం ఎంప్లాయిస్, మునిసిపల్ వర్కర్స్ జె ఏ సి గౌరవ అధ్యక్షులుగా శ్రీ ఏ. నాగరాజు ఎన్నిక

హిందూపురం మునిసిపాలిటి ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, కార్మికుల జే ఏ సి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జే ఏ సి అధ్యక్షులు శ్రీ బండి ఆనందరాజు , ప్రధాన కార్యదర్శి శ్రీ బి.మనోహర్ ఆధ్యర్యంలో నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు గా శ్రీ ఏ. నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఏ. నాగరాజు మట్లాడుతూ హిందూపురం నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ ఆద్వర్యంలో తమ దృష్టి కి ఉద్యోగులు తీసుకొచ్చిన ఎన్నో ఏళ్ళుగా అపరిష్కారంగా ఉన్నా ఉద్యోగుల సొంతింటి కళ కోసం ఇళ్ళ పట్టాలు వచ్చెటట్టుగా చేసేందుకు, మునిసిపాలిటి మరియు సచివాలయాలలో నెలకొన్న ఉద్యోగుల సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు, మునిసిపాలిటి పరిధిలో ఇటీవల కాలంలో మరణించిన ఉద్యోగుల కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామాకాలు చేపట్టేందుకు, విస్తరిస్తున్న పట్టణ అవసరాలకు అనుగుణంగా అదనపు శానిటేషన్ కార్మికుల నియామకం కోసం కృషి చేస్తానని ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జే ఏ సి ఉపాధ్యక్షులు రామాంజినేయులు, సిరాల చంద్రలు, సలహాదారులు శోభన్ రెడ్డి, సుధాకర్ లు, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, కార్యనిర్వాహకలు రాము, భగవంతప్ప, హరినాథ్ లు, సంయుక్త కార్యదర్శులు సనాఉల్లా, జే.పి. రెడ్డి లు, జే ఏ సి నాయకులు శంకర్, చంద్ర, గణేశ్, అశ్వర్థప్ప, హరూన్, ప్రసాద్, రాజేష్, , జకాఉల్లా, భాస్కర్, నవీన్, ఉమాశంకర్, రిటైర్డ్ ఉద్యోగులు సాయినాథ్, అశ్వర్థప్ప, ఆంజినేయులు మరియు హైదర్ వలి, ఉద్యోగులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

అతిథికి నీడేది?

సమావేశాలు.. ప్రారంభోత్సవాలు, ఇతర ఏ పనిపై మంత్రులు, ప్రముఖులు వస్తే వారికోసం పట్టణ ప్రాంతాల్లో అతిథి గృహాలు ఆతిథ్యం ఇచ్చేవి. గతంలో వాటికి ప్రత్యేక స్థానం కూడా ఉండేది వైకాపా ప్రభుత్వంలో వాటి ఊసే లేకుండా పోయింది. ఏదైనా పనిమీద మంత్రులు, రాష్ట్రస్థాయి అధికారులు వస్తే హొటల్లోనే బస్సు చేసేవారు. కొన్నేళ్లుగా అతిథి గృహాల నిర్వహణపై దృష్టి సారించకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

-నిర్వహణ లోపంతో భవనాలు నిరుపయోగం

-వైకాపా పాలనలో పట్టించుకోని వైనం

ఏలూరు ఆగస్టు 14 (నిజం పత్రిక ప్రతినిధి) : జిల్లాలో తాడేపల్లిగూడెం, నరసాపురం పట్టణాలు డివిజన్ కేంద్రాలుగా ఉండేవి. ఆయా చోట్ల ఆర్ అండ్ బి అధ్వర్యంలో అతిథి గృహాలు నిర్మించారు. ఏదైనా కార్యక్రమాలకు మంత్రులు,జిల్లా స్థాయి అధికారులు వస్తే అక్కడ బస చేసేవారు. రెండు మూడు రకాల సూట్లు ఉండేవి. స్థాయిని బట్టి వారికి కేటాయించేవారు. కొంతమంది పనివారు కూడా ఉండేవారు. తెదేపా ప్రభుత్వ హయాంలో కొన్ని మరమ్మత్తులు చేపట్టారు. కొన్నాళ్లపాటు నిర్వహణకు అనుకూలంగా మారాయి. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటి నిర్వహణను గాలికి వదిలేసింది. ఫలితంగా అవి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరాయి. మరికొన్ని నిర్వహణ లేమితో నిరుపయోగంగా మారాయి.అతిథి గృహాలు అందుబాటు లో లేక గతంలో ఎవరైనా ప్రముఖులు వస్తే హొటల్లో కొంత సమయం సేదతీరే పరిస్థితి ఎదురైంది. ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు లో ఆర్ అండ్ బి అతిథిగృహం కొన్ని దశాబ్దాల పాటు సేవలు అందించింది. విశాలమైన భవనం, ప్రశాంత వాతావరణం కలిగిన ఆవరణ, మూడు, నాలుగు సూట్లతో అతిథులను ఆకర్షించేవి. అలనా, పాలన లేక గదులు పూర్తిగా పాడయి అతిథి గృహం చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి, పాములకు,అసాంఘిక కార్యక్రమాలకు ఆవాసంగా మారింది. పవిత్ర పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలకు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి రాష్ట్రస్థాయి అధికారులు, మంత్రులు తరచూ వస్తున్నా సరైన అతిథి గృహం లేక తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది. ప్రస్తుతం ఉన్న నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులు కోసం గత వైసిపి ప్రభుత్వంలో ఈ అతిథి గృహాలను పట్టించుకోలేదు. టిడిపి ప్రభుత్వ హయాంలో మరమ్మత్తులు చేసిన తరువాత వైకాపా ప్రభుత్వం నిర్వహణను గాలికి వదిలేయడంతో పాడైపోయింది. ఈ ప్రభుత్వంలోనైనా అతిథి గృహాలకు మోక్షం కలుగుతుందని అంతా భావిస్తున్నారు.

రింతాడలో ఘనంగా అభయాంజనేయ గౌరీ పరమేశ్వరుల ప్రతిష్ట

నిజం న్యూస్ గూడెం కొత్తవీధి న్యూస్ లైన్ అల్లూరి సీతారామరాజు జిల్లా

జి.కే వీధి మండలంలోని రింతాడ పంచాయితీ రింతాడ గ్రామంలో ఘనంగా అభయాంజనేయ,గౌరీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమన్ని భీమిలి సద్గురు సాయినాథ సేవ ఆశ్రమకర్త యోగరాజ్(సాయిరాం స్వామీజీ) చేతుల మీదుగా రింతాడ గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్టను ఏర్పాటుచేసారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అశేష భక్తజనంతో ప్రతిష్ట కార్యక్రమం పాల్గొని భజన కార్యక్రమాలు జైశ్రీరామ్ అంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి సమరతసేవ ఫౌండేషన్ ధర్మకర్తలు,విశ్వహిందూ పరిషత్ సభ్యులు,సత్యసాయి సేవదల్ భక్తులు మరియు వనవాసి కళ్యనసభ్యుల సమక్షంలో శ్రీ అభయాంజనేయ స్వామి మరియు పాండవ గిరి పై గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను ఘనంగా భక్తులతో ప్రతిష్టించి భక్తులకు అన్నసంరాధన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు నిర్వహణ కమిటీ ఏర్పాట్లు చేసింది.

జోగింపేట గురుకుల పాఠశాలలో మిగులు సీట్లకు ప్రవేశాలు

పార్వతీపురం ఆగష్టు 14,(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని జోగింపేట డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకులంలో మిగులు ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ జే. వి. ఎస్ మధుబాబు తెలిపారు. 2024- 25వ విద్యా సంవత్సరానికి ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు టిసి, స్టడీ, తల్లిదండ్రుల ఆధార్ జెరాక్సులు, కుల, ఆదాయ ధృవపత్రం, 5 కలర్ ఫొటోలను నేరుగా స్కూల్ కి వచ్చి అడ్మిషన్ పొందవచ్చునన్నారు. 5వ తరగతిలో ఎస్సి కి 20 సీట్లు, 6వ తరగతికి ఎస్సి కి 18 సీట్లు, 7వ తరగతికి ఎస్సి కి 16 సీట్లు, 8వ తరగతికి ఎస్సి కి 14 సీట్లు, 9 తరగతికి ఎస్సి కి 6 సీట్లు ఉన్నాయన్నారు. ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరానికి ఎస్సి కేటగిరిలో 14 సీట్లు కాలి ఉన్నాయన్నారు. ఇంటర్ లో ఖాలీ ఉన్న సీట్లకు పదో తరగతి సప్లమెంటరీలో ఉత్తర్ణీత సాధించిన వారు కూడా అర్హులని కళాశాల ప్రిన్సిపాల్ మధు బాబు ప్రకటన లో తెలిపారు.

హర్ ఘర్ తిరంగాలో పెదవలస సిఆర్పిఎఫ్ పోలీసులు

నిజం న్యూస్ గూడెం కొత్తవీధి న్యూస్ లైన్ అల్లూరి సీతారామరాజు జిల్లా

జి.కే విధి ఆగస్టు మండలంలోని పెదవలసలోని సిఆర్పిఎఫ్ ఏ 234 వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ గిరిజ శంకర్ ఆధ్వర్యంలో హార్ ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల పిల్లలకు బిస్కెట్లు,చాక్లెట్స్ పంచారు.మరియు ప్రభుత్వ పి.హెచ్.సి ఆసుపత్రి లోని రోగులకు పళ్ళు బ్రెడ్డు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పెదవలస,మద్దిలవీధి,టెన్నవీధి కవాతు ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ గిరిజా శంకర్,ఏ కంపెనీ 234వ బెటాలియన్ జవాన్లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి జిల్లా,హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆగష్టు 16 వ తేదీ పర్యటన వివరాలు :

ఉదయం 8: 00 - గంటలకు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం లో "అన్న క్యాంటీన్" ప్రారంభం ఉదయం 8 : 30 - గంటలకు హిందూపురం పట్టణం లో చిన్న మార్కెట్ వద్ద " అన్న క్యాంటీన్ " ప్రారంభం. ఉదయం 9: 15 - గంటలకు మెయిన్ బజార్ లో ఉన్న జామియా మసీదు సందర్శన. ఉదయం 10 : 30 గంటలకు 16 లక్షల రూపాయలతో లేపాక్షి మండలం మానేపల్లి లోనిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభం. 12 : 00 గంటలకు - హిందూపురం పట్టణం లో పశువుల ఆసుపత్రి ప్రాంగణం లో 15 లక్షల రూపాయల తో నిర్మించే మందుల స్టోర్ రూమ్ కు భూమి పూజ. 4 : 00 గంటలకు- హిందూపురం ఆర్టిసి బస్టాండ్ నందు 3 నూతన ఎక్స్ప్రెస్ బస్సులు ప్రారంభం. (తిరుపతి - 2,. కర్నూలు - 1)

స్కూల్ బస్సు లు, ఆటో లు కండిషన్ లో ఉండాలి

జిల్లా రవాణాశాఖ అధికారి ఎం శశి కుమార్

పార్వతీపురం, ఆగస్టు 14 (నిజం చెపుతాం ప్రతినిధి) : పాఠశాల వాహనాలు కండిషన్ లో ఉండాలని జిల్లా రవాణాశాఖ అధికారి ఎం శశి కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్కూల్ బస్సులు రోడ్ ప్రమాదాల నివారణకు విద్యా సంస్థల యాజమాన్యం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలోని విద్యా సంస్థల యాజమాన్యాలు క్రింది సూచించిన నియమాలను పాటించాలని ఆయన పేర్కొన్నారు. స్కూల్ బస్ ను పూర్తి సామర్థ్యం లో వుండాలి.డ్రైవర్ మరియు పర్యవేక్షకుడు వాహనం లో అందుబాటులో ఉండాలి.వాహనం బయలు దేరే ముందు వాహనమును పరిశీలించి ఏమైనా లోపాలు వుంటే వాటిని సరిదిద్దుకుని స్టూడెంట్స్ తో ప్రయాణించాలి. డ్రైవర్ మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం సేవించి వాహనమును నడపరాదు. వాహన పరిమితిని మించి ప్రయానించరాదు. స్కూల్ బస్సు లో ప్రదమ చికిత్స బాక్స్ తప్పని సరిగా ఉండాలి. స్కూల్ బస్సు బయలుదేరే ముందు లైట్స్/ వైపర్స్/టైర్స్ /బ్రేక్ కండిషన్ చూసుకొని బయలు దేరవలెను.స్కూల్ ఆటోలో పరిమితికి మించి (6 గురు కి మించి) ప్రయాణించ రాదు. జిల్లాలో గల పాఠశాలలకు విద్యార్థులను తీసుకొని వెళుతున్న ఆటో రిక్షా యజమాని లేదా డ్రైవర్ లు పై నిబంధలను విధిగా పాటించి తమ వాహనములను వాహన సామర్థ్యం (ఫిట్నెస్ సర్టిఫికేట్ రెన్యువల్) పునరుద్ధరణ చేసుకొని పరిమితికి మించకుండా విద్యార్థులను తీసుకొని వెళ్లవలసినదిగా ఆయన కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపే స్కూల్ ఆటో రిక్షా లపై జిల్లా రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో పథకాలు సాధించాలి - ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం ఆగష్టు 14,(నిజం చెపుతాం ప్రతినిధి) : మన్యం జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో పథకాలు సాధించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఇటీవల రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన టైక్వాండో పోటీల్లో బంగారు పతకం, మూడు రజిత పతకాలు మరియు మూడు కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తు లో ఇలాంటి మరిన్ని విజయాలు అందుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. బంగారు పతకం సాధించి మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరిగే జాతి స్థాయి పోటీలకు వెళ్తున్న హర్షిత్ శర్మ లను, కోచ్ అనిల్ కుమార్ శర్మ ను ఎమ్మెల్యే అభినందించారు.

దశాబ్ధాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిస్తున్నాం.. అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

నిజం చొప్పు అనంతపురం టౌన్ రిపోర్టర్ నాగేంద్ర ఆగష్టు 14

అనంతపురం అర్బన్ నారాయణపురంలో 4.96కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.నిధులు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు తెలిపారు .వర్షాలు వస్తే ఐదు గ్రామాలకు వెళ్లేందుకు ఇబ్బంది ఉండేది.ఇప్పుడు రెండు గ్రామాలకు 11కిలోమీటర్లు కలసి వస్తుంది.భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం.నారాయణపురం గ్రామం మీదుగా పలు గ్రామాలకు ప్రయాణం సులభతరమవుతుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

గుండుగొలను గ్రామంలో ప్రజలు పారిశుద్ధ్య సమస్యలతో సతమతం

-కార్యదర్శి నిర్లక్ష్యంతో అపరిశుభ్ర వాతావరణం

-ప్రజలకు అందని సంక్షేమ సేవలు

ఏలూరు ఆగస్టు 13 (నిజం పత్రిక ప్రతినిధి): ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో మౌలిక సదుపాయాలు లేక నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో ఈ గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణం చేయకపోవడంతో వర్షాకాలంలో కచ్చా డ్రెయిన్ లలో మురుగునీరు పారక, రహదారులు గుంతలు పడి దారుణంగా మారాయి. పంచాయితీ సిబ్బంది వారాల తరబడి డ్రైనేజీలు శుభ్రపరచక పోవడంతో గూడాల వారి వీధి, ఉప్పర్ల కాలనీ ప్రజలు జ్వరాలు, డయేరియా వ్యాధుల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రుల పాలవుతున్నారు. డ్రైనేజీల లోని మురుగు తొలగించడం, రసాయనాలు వెదజ అల్లడం వంటి పనులను నిర్వహించిన దాఖలాలు లేవని, దీనివలన గ్రామంలో విపరీతంగా దోమలు వీర విహారం చేస్తున్నప్పటికీ, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పబ్లిక్ కొళాయిలు మురికి కాలువల్లో ఉన్న వాటిని తొలగించి వాటిని భద్రత కలిగిన చోటకు తరలించాలని ఎన్నిసార్లు పంచాయితీ కార్యదర్శికి లిఖిత పూర్వక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ వాటిని పరిష్కరించకుండా వైకాపా నాయకుల సేవలో కార్యదర్శి తరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామంలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పంచాయితీ కార్యదర్శి ఆగడాల లంక పంచాయతీకి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నందున ఆయన ఎప్పుడూ ఏ రోజు పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటారన్న విషయం తెలియకపోవడంతో గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తమ సమస్యల పరిష్కారం కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గుండుగొలను గ్రామపంచాయతీ కార్యదర్శిని నిజం పత్రిక ప్రతినిధి వివరణ కోరడానికి ప్రయత్నించగా, సమాచారం చెప్పడానికి తనకు సమయం లేదని నిర్లక్ష్యపు సమాధానంతో బయటకు వెళ్ళిపోయారు. సంబంధిత మండల స్థాయి జిల్లా అధికారులు కల్పించుకొని గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి ఆర్థిక సాయం

(నిజం న్యూస్) గోపాల్పేట్ మండల్ ఆగస్టు 14 గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ కు చెందిన వల్లెపు రవి (38) ఆర్థిక ఇబ్బందులతో గురై 14-08-2024 బుధవారం రోజున తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మంద సత్యశీలా రెడ్డి తెలుపగా వారు ఎమ్మెల్యే మెగా రెడ్డి సమాచారం ఇచ్చారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే బాధితుడి కుటుంబానికి రూ.?5000 ఆర్థిక సాయం తల్లి రాములమ్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న,ఉపాధ్యక్షుడు నాగ శేషు,కేతపల్లి వెంకటయ్య,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,తెలుగు బాలయ్య, బ్యాదారి శాంతయ్య,కొంకాలి వెంకటేష్,యపచెట్టు సామేలు,కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

శ్రీనివాసపురం ఈస్ట్ జోడల్ కమిషనర్ తో కలిసి పర్యటించిన కార్పొరేటర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,(నిజం న్యూస్)రామంతపూర్ డివిజన్లోని శ్రీనివాసపురం ఈస్ట్, రామ్ శంకర్ నగర్, కాలనీలలో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఈ అవస్థలను గమనించిన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, వెంటనే స్పందించి కార్పొరేటర్ తో కలిసి కాలనీలో పర్యటించి స్ట్రాం వాటర్ లైన్ కు సంబంధించిన పనులను బుధవారం(ఈరోజే) 77 లక్షలు సాంక్షన్ చేయించి, ఈ యొక్క పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో డిసి ఆంజనేయులు, ఈఈ నాగేందర్, డి ఈ చందన, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణ దాస్, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది,

తాగుబోతులకు అడ్డాగా మారిన ఇంద్రనగర్ మెట్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14,(నిజం న్యూస్)రామంతపూర్ డివిజన్ ఇందిరా నగర్ ప్రధాన రహదారి పైనుండి ప్రజలు ఇందిరానగర్ కు వెళ్లే దారి మెట్లు తాగుబోతులకు అడ్డగా మారిందని, ఇంతకుముందున మెట్లు తీసి వర్టికల్ గా వేయడం ద్వారా తాగుబోతులకు అడ్డాగా మారిందని, చైను స్నాచింగ్, అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, తాగి అందర్నీ దూషించడం లాంటి సంఘవిద్రోహక కార్యక్రమాలు జరుగుతున్నాయని దీన్ని అరికట్టాలని కాలనీవాసులు రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు దృష్టికి తీసుకొని వచ్చి వినతి పత్రం ఇవ్వడంతో సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు డి ఈ సరిత, ఏ ఈ ఆనంద్ లను పిలిపించి కార్పొరేటర్ దగ్గరుండి వారికి సమస్యలను తెలియజేశారు. వారు వెంబడే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డే

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (నిజం న్యూస్) జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగా గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయమును మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో నిర్మించిన దుకాణాలను పరిశీలించారు.మార్కెట్ ను మొత్తం కలియ తిరిగారు.పెద్ద,పెద్ద పట్టణాల్లో మాదిరిగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేయడం వల్ల పట్టణంలోని చిరు వ్యాపారస్తులకు ఈ మార్కెట్ వారికి పనికి రాలేక పోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాధనం వృధా కాకుండా మార్కెట్ సముదాయను వినియోగంలోకి తెచ్చే విధంగా ప్రణాళిక రూపొందించాలని మున్సిపల్ కమిషనర్ సునీత, మున్సిపల్ ఇంజనీర్ మహేష్ కు సూచించారు.దీనిపై ప్రజాప్రతినిధులతో అభిప్రాయాలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.మున్సిపాలిటీ కి ఆదాయం వచ్చే విధంగా మార్కెట్ ను ఇతరులకు అద్దెకు ఇచ్చే అవకాశలు ఉంటే చూడాలని సూచనలు చేశారు.అనంతరం హైదరాబాద్ రోడ్డులో బీసీ కాలనీ పక్కన కొత్తగా నిర్మించిన మున్సిపల్ పార్క్ ను పరిశీలించారు.పార్క్ లో ఏర్పాటు పై సంతృప్తి వ్యక్తం చేశారు. పార్కు లో ఉదయం వేళలో పార్క్ కు వచ్చే ప్రజలకు జిమ్ తో పాటు ఇక్కడే యోగ చేయించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.త్వరలో మంత్రులచే పార్క్ ప్రారంభోత్సవం ఉంటుందని మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి.వేణుగోపాల్,గందే. చంద్రకాంత్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, కౌన్సిలర్ ఆమీరుద్దీన్,నాయకులు మారుతి, వెంకు గౌడ్ కొంకల్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, ఇంజనీర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ విభజన గాయాల స్మారక దినోత్సవ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుల మున్నూరు రవీందర్

వనపర్తి బ్యూరో 14 ఆగస్టు (నిజం న్యూస్) : బుధవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఆధ్వర్యంలో"దేశ విభజన గాయాల" 'స్మారక దినం' కార్యక్రమాన్ని హర్ ఘర్ తిరంగా యోజన జిల్లా కన్వీనర్ కే. మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ ఈరోజు మనం ముప్పన్నెల జెండా ఎగురవేసి జరుపుకుంటున్న సంబరాల వెనుక ఎంతో విషాదంఎంతోమంది త్యాగం తెగిపడిన నరకంఠాలు ఉన్నాయని లక్షలాదిమంది భరతమాత ముద్దుబిడ్డలు జైల్లో ఉండి ఉరికంబాలు ఎక్కారని దేశ విభజన సమయంలో పంజాబ్ కి శవాల గుట్టలతో వచ్చిన రైళ్ళని గుర్తుచేసుకుంటే మనుషులు అంత నీచంగా ఉంటారా అనిపిస్తుందని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.స్వాతంత్రోద్యమం జలియన్ వాలా బాగ్ సంఘటన లో వందల మందిని జనరల్ డయ్యర్ కాల్చి చంపితే దానిని చూసిన 11 సంవత్సరాల వయసున్న భగత్ సింగ్ ఆయను చంపేందుకు శపథం పుని చివరికి ఉరి తీసే సమయంలో మీ ఆఖరి కోరిక ఏంటి అంటే.. ఉరికంబం మీద నిలబడి ఊహాగానం చేసేద ఆ ఊహల ఊయలలో మరో జగత్తు వీక్షించెద అని చెప్పిన మహనీయులు భగత్ సింగ్ సుఖ్దేవ్ ఆజాద్ చంద్రశేఖర్ అని గుర్తుచేశారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా అభద్రత భావం వెంటాడుతుందని ఇది వాంఛనీయం కాదనిమోడీ బలహీనపడితే దేశం బలహీన పడుతుందని ప్రజలంతా భావిస్తూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత మోదీ కి ఇంకా బలం ఇవ్వాల్సి ఉండేదని బాధపడుతున్నారని ప్రపంచంలో భారత దేశానికి గొప్ప స్థానం తీసుకొచ్చిన వ్యక్తి మోదీ అని దానిని కొనసాగించాలంటే ఇంకా కొన్ని చట్టాలు తీసుకొచ్చినప్పుడు మాత్రమే ఇప్పుడున్న అభద్రత భావం పోతుందని పార్లమెంటులో జరుగుతున్న పరిణామాలను చూసి మేధావులు, సంఘసంస్కర్తలు బాధపడుతున్నారని స్వతంత్ర వేడుకలంటే సంబరాలు మాత్రమే కాదు జరిగిన గాయం అని కూడా గుర్తు చేసుకుంటూ మనమంతా ఉమ్మడిగా ఒక్కతాటిపై లేకపోతే ఏం జరుగుతుందో ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం ,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, హిందు వాహిని నాయకులు అభిలాష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ ,జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి బోయల రాము, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ ,మాజీ జిల్లా కార్యదర్శి పద్మమ్మ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు ఆవుల కవిత యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్ పట్టణ ఉపాధ్యక్షులు పిఎం రాము తదితరులు పాల్గొన్నారు

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి... పెండింగ్ కేసులు త్వరితతగతిన పూర్తి చేయాలి

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (నిజం న్యూస్)జిల్లా పరిధిలో నిత్యం శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని ఎస్పీ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ రైటర్లతో ఆఫ్ ఇయర్లీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్ కేసులను న్యాయ అధికారాలతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడీకరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని, ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించా లన్నారు. జిల్లా పరిధిలో పాత నేరస్తులు జైలు నుండి విడుదలైన వారి పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో ఆయా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 17 తేదీన కోస్గిలో మెగా జాబ్ మేళా ఉన్నందున యువతకు అవగాహన కల్పించి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబర్ 1 నుండి జిల్లా పరిధిలో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించి ఆకస్మిక వాహనాల తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సామాజిక అంశాలపై లోకల్ పోలీసులు, షీ టీమ్స్, పోలీస్ కళాబృందం వారు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, దస్రు నాయక్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, కుర్మయ్య, బాల వెంకట రమణ, రామ్ లాల్ , రమేష్, ఎస్ ఎం. నవీద్, మురళీ, బాగ్య లక్ష్మీరెడ్డి, స్టేషన్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నల్ల చెరువులో గుర్రపుడెక్క పరిష్కారానికి చర్యలు,పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14,(నిజం న్యూస్)ఉప్పల్లోని నల్ల చెరువులో గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించాలని కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి కోరారు. గుర్రపు డెక్క కారణంగా చెరువు అపరిశుభ్రంగా మారిందన్నారు.ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో నల్ల చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపట్టారు.రజిత పరమేశ్వర్ రెడ్డి బుధవారం సీనియర్ ఎంటామాలజీ విభాగం అధికరి రజిని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి తో కలిసి నల్లచెరువును పరిశీలించారు.నల్ల చెరువులో గుర్రపు డెక్క కారణంగా దోమలు, ఈగల సమస్య పెరిగిపోయిందన్నారు. దోమల కారణంగానే మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన ప్రజలు పడుతున్నట్టుగా గుర్తు చేశారు.గుర్రపు డెక్కను చెరువులో నుంచి తక్షణమే పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులకు సూచించారు. దీనిపై స్పందించిన అధికారులు తక్షణమే పనులను వేగవంతం చేశారు.కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ పృథ్వి ,బాకారం లక్ష్మణ్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,పాశికంటి నాగరాజ్ , తుమ్మల దేవి రెడ్డి ,కంది శ్రవణ్ రెడ్డి ,ఆకారపు అరుణ్ , ప్రసాద్ , అజీజ్ ,లూకాస్ నల్ల ప్రభాకర్ రెడ్డి , విట్టల్ నాయక్ ,సీ డి వెంకట్ ,బాకారం అరుణ్ ,బజారు నవీన్ గౌడ్,,ప్రశాంత్, చిన్నా, రంగుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి: ఏఐటీయూసీ

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు14 రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా ఆఫీసులో ఏఐటియుసి జిల్లా విస్తృతం కౌన్సిల్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేస్తున్నారని తెలంగాణలోనూ అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని, చట్టం ప్రకారం కనీస వేతనం ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు తీర్పు చెప్పిన అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను అనుసరించి కార్మిక లోకానికి అన్యాయం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి నిర్వీర్యం చేశారన్నారు. పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరేలా రోజుకు 8 గంటలు ఉన్న పని దినాన్ని 12 గంటలకు పెంచారని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో 12 గంటల పని దినం అమలు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల అభివృద్ధి సంక్షేమం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. కార్మిక పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా మోడీ మెడలు వంచాలన్నారు. ఏఐటీయూసీ లో చెరి కార్మికులు హక్కులు సాధించుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు భరత్, జిల్లా అధ్యక్షులుకే శ్రీరామ్, కార్యదర్శి మోష, ఉపాధ్యక్షుడు శ్రీహరి, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్, రవీందర్, శ్యాంసుందర్, రఘు, కృష్ణవేణి, లక్ష్మమ్మ, ఆంజనేయులు, కృష్ణ, వరుణ్, ఎత్తంమహేష్ తదితరులు పాల్గొన్నారు.

యమ్ వి ఆర్ ట్రస్టు పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14,(నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం వంపుగూడలో నివాసముంటే ఒక నిరుపేద కుటుంబానికి చెందిన డిగ్రీ విద్యార్థి వసుంధర కాలేజీల్లో బీకాం కంప్యూటర్ సైన్స్ సంవత్సరం ఫీజు కట్టడానికి ఆర్థిక సహాయం అందించిన యమ్ వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారనేని ఫణీంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంలో పిల్లల భవిష్యత్తు, చదువు ద్వారా ఒక కుటుంబం బాగుపడుతుందని అన్నారు, మానవసేవయే మాధవ సేవ అని చిన్నప్పటి నుండి మా అమ్మ చెప్పిన మాట జ్ఞాపకం వస్తుందని ఇలాంటి సందర్భాలలో ఒక పేద కుటుంబాన్ని ఆదుకోవడం మాకు చాలా ఆనందాన్నిచ్చిందని అన్నారు

కోట కొండలో నిరసన ర్యాలీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు14 (నిజం న్యూస్) నారాయణ పేట మండలం కోటకొండ గ్రామం శ్రీసరస్వతీ శిశు మందిరము పాఠశాల అధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు,ఆచార్యులు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసన వ్యక్తం చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల అధ్యక్షుడు వి.శ్రీనివాసులు,నమితి కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతు బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగే హింసాకాండ ను ఆపాలని డిమాండ్ చేశారు.ప్రపంచ మానవ హక్కుల సంఘం స్పందించాలని బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఆచార్యులు,మాతాజీలు, పోషకులు పాల్గొన్నారు.

ఘర్ ఘర్ తిరంగా,, హబ్సిగూడ గీతాంజలి విద్యార్థినిల ర్యాలీ

- ముఖ్యఅతిథిలుగా సతీష్ కుమార్, గోనె శ్రీకాంత్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,(నిజం న్యూస్) ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఘర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బిజెవైయం ఆధ్వర్యంలో హాబ్స్ గూడ గీతాంజలి మహిళా కళాశాల విద్యార్థులతో "తిరంగా ర్యాలీ " నిర్వహించడం జరిగింది. విధ్యార్థినిలు ఉత్సాహంతో భరతమాత కి జై, వందేమాతరం, జై జవాన్ - జై కిసాన్, ఘర్ ఘర్ తిరంగ - హర ఘర్ తిరంగ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు యం.సతీష్ కుమార్ చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని అందరికి ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు రేపటి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మన ప్రీయతమ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని కుల,మత ప్రాంత వర్గ బేధాభిప్రాయం చూడకుండా పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా అందరూ స్వాతంత్ర్య వేడుకలను జెండా పండుగను జరుపుకోవాలని ప్రతి భారతీయుడు గర్వంగా ఫీలు అవ్వాలని ఇది మనందరికీ గర్వకారణం అని అన్నారు.బి ఈకార్యక్రమంలో గీతాంజలి కళాశాల యాజమాన్యం చిల్కానగర్ డివిజన్ బిజెవైయం అధ్యక్షులు డప్పు దత్తసాయి, పాస్తం రాజు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం గోధుమలు పట్టుకున్న ఉప్పల్ పోలీసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,(నిజం న్యూస్)ఉప్పల్: డివిజన్ ఇండస్ట్రియల్ ఏరియా రామంతాపూర్ అజంతా హోటల్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఎస్ఐ నరేందర్ బిసి-2 సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వాహన అనుమానస్పదంగా వస్తుండగా దానిని తనిఖీ చేయగా వాహనంలో 54 బస్తాలు(24 బస్తాల పీడీఎఫ్ బియ్యం, 30 బస్తాల గోధుమలు)పట్టుకున్నారు. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం రెహమాన్ అనే వ్యక్తి రామంతపూర్ లో ఒక రూమ్ అద్దెకు తీసుకోని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతోనే పీడీఎస్ బియ్యం,గోధుమలను పేద ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి కెసిఆర్ నగర్ నుంచి అశోక్ లేలాండ్ వాహనంలో రెహమాన్ దగ్గర పనిచేస్తున్న రౌషన్ కుమార్(19), మున్సి ముఖియా(42), మాద్రి ముకియ(40), చుడాన్ ముకియ(50)ఈ నలుగురు వ్యక్తుల ద్వారా అబ్దుల్లాపూర్ మెట్ పౌల్ట్రీఫారం శివార్లలోకి తరలిస్తుండగా ఉప్పల్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుంచి నుంచి 24 బస్తాల పీడీఎస్ బియ్యం, 30 బస్తాల గోధుమలు, అశోక్ లేలాండ్ వాహనం, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అన్నారు

మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే జన్మదిన శుభాకాంక్షలు...

నిజం, చెపుతాం, ఆగస్టు 14 మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బుధవారం జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 11:50 నిమిషాలకు మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డబ్బులు డిమాండ్ చేస్తూ.. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు

రామగుండం ఆగస్టు 14, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియాలోని,తేది 12.8.2025 రోజు నాగునూరి రాజు, తండ్రి పేరు, ఐలయ్య ఆర్/ఓ చంద్రబాబు కాలనీ కి చెందిన వ్యక్తి అయినా.. భార్య 25 డివిజన్ కార్పొరేటర్ అని చెప్పుకుంటూ.. బిల్డింగ్ నిర్మించే వారు అయినా ఓదెల జితేందర్ , తండ్రి పేరు, ప్రకాశం ను వ్యక్తి ని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తు.. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై కేసు నమోదు కాగా, కేసు నమోదు ఐనప్పటినుండి ఇంట్లో లేకుండా తప్పించుకుంటూ.. తిరుగుతూ ..ఈరోజు ఇద్దరు పంచుల సమక్షం లో వారి ఇంటికి బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం 3 రోజుల్లో.. పోలీసు స్టేషన్ కు రావాలని నోటీసు అతికించనైనది. ఎల్. భూమేష్, ఎస్సై గోదావరి ఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్.

భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 16న సదరం క్యాంపు నిర్వహణ

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు14: భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ దవాఖానాలో ఈనెల 16నసదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు బుధవారం తెలిపారు. సదరం క్యాంపు కొరకు రెన్యువల్ దరఖాస్తులు, కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మీసేవ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చిట్యాల,మొగుళ్లపల్లి, టేకుమట్ల, కాటారం, మహదేవపూర్, భూపాలపల్లి, రేగొండ, పలిమెల మండలాల వారు మీసేవ దరఖాస్తుతో క్యాంపుకు రావాలని పేర్కొన్నారు.

ఇంటి భోజనానికి భారత ప్రభుత్వం గుర్తింపు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 14(నిజం న్యూస్) వరంగల్ జిల్లా నర్సంపేట నడిబొడ్డున ఉప్పలయ్య అనే వ్యక్తి 30ఏళ్ల నుంచి నడిపించిన హోటలు ఇప్పుడు భారత ప్రభుత్వ గుర్తింపు లభించింది. అక్కడ దొరికేది రుచికరమైన, నాణ్యమైన ఇంటి భోజనం. తక్కువ ధరలకే లాభాపేక్ష లేకుండా అందిస్తున్నారు. ఈ హోటలకు భారత ప్రభుత్వం (మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్) నుంచి రీజినల్ హెడ్ ఆఫీసు హైదరాబాద్ ద్వారా అవార్డు వచ్చింది.అంతే కాకుండా ఆకలి తో వచ్చే వారిని డబ్బులు లేకున్నా కడుపు నిండా భోజనం పెట్టి ఆకలి తీర్చుతాడు.నర్సంపేట లో ఎన్ని హోటల్ లు ఉన్న కూడా పెంకుటిల్లు లో ఉన్న ఉప్పలయ్య హోటల్ కె అధిక ప్రాధాన్యం చూపుతారు.

కళాశాలల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జయశంకర్ భూపాలపల్లి(నిజం న్యూస్) ఆగస్టు14: భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు. పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఎస్ఎఫ్ఐ నేతలు సందర్శించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ గ్రామాల్లోని విద్యార్థులకు కళాశాలకు వెళ్లేందుకు వీలుగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లినీ దర్శించుకున్న కాంగ్రెస్ పార్టి నాయకులు

చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 14(నిజం న్యూస్) పోచమ్మ తల్లి ని లింగపురం కాంగ్రెస్ నాయకులు ర్శించుకున్నారు..లింగాపురం గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టి నాయకులు పోచమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో పోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మాట్లాడుతూ గ్రామ దేవత పోచమ్మ తల్లీ ఆశీస్సులు గ్రామ ప్రజల పైన ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ పార్టి అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి చిన్నగురిజాల మాజీ సర్పంచ్ అమిరెడ్డి అనిత శంకర్ మాజీ ఉపసర్పంచ్ రాగిరి కమలాకర్ పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూదెలు ఎలుగోయా అశోక్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్ గొట్టే శివనఇందూరి రాజు అమిరెడ్డి కర్ణాకర్ ముత్యాల శ్రీనివాస్ వెంగళదాసు రామ్మూర్తి బొంత రాజు మామిండ్ల రాజు నామోజు రాజు సరిగే చిన్న కుమారస్వామి కడిదెల రాజుకుమార్ చిన్నాల రవి చిన్నాల సతీష్ గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటా...

- కార్యకర్తల ను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.
- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు.
- కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

ఏటూరునాగారం ఆగస్ట్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మంగపేట మండల అధ్యక్షులు పార్టీ కుడుములలక్ష్మినారాయణఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందానాయక్,పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి మండలంలో పలు గ్రామంలో పర్యటించారు. మంగపేట మండలంలో బోర్ నర్సాపూర్, కమలాపురం,కొత్తపేట, రమణక్కపేట, పాలయిగూడెం, వాడగూడెం గ్రామాలకు చెందిన బాధితులకు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు మొత్తం 2,34 000 =(రెండు లక్షల ముప్పైనాలుగు వేల) రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ మాజి సీఎం కెసిఆర్తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు పెద ప్రజలకు అందజేశారని అన్నారు, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు మహా అద్భుతమని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం, చేస్తున్న , అసత్య ప్రచారాలు తెలంగాణ ప్రజలు నమ్మరు అని అన్నారు,,బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని వారికి ఏ కష్టం వచ్చినా ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఏ కార్యకర్త కూడా అదేయ పడకూడదని అని రాబోవు కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు, అలాగే ఇటీవలే మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాజుపేట గ్రామ కమిటీ నాయకులు వనుకూరి ప్రవీణ్ కుమార్, ఇటీవలే మృతి చెందగా ఈరోజు దశదిన కర్మలకు హాజరై చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చరు, అలాగే రాజుపేట గ్రామానికి చెందిన వారి డాక్టర్ కరివర్తి గారు ఈటీవీలో అనారోగ్యం గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించే ధైర్యంగా ఉండాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పి ఏ సి యెస్ చైర్మన్ తోట రమేష్,పి ఏ సి యెస్ డైరెక్టర్ సిద్దశెట్టి లక్ష్మణ్ రావు , జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు,కూర్బన్ ఆలీ, సిహెచ్ రాజేందర్, కర్రి శ్యాంబాబు, మహిళామండలఅధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి, పార్వతి, గ్రామ కమిటీ అధ్యక్షులు, సూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్, రావుల రమణ, రొడ్డ సుదర్శన్,చదలవాడ సాంబశివరావు, రూప భద్రయ్య, మైనార్టీ మండల అధ్యక్షులు ఆష్టల్ , పార్టీ శ్రేణులు, చల్లగురుగుల తిరుపతి ,బుట్టో, అయూబ్, అన్వర్,రవీందర్, నాగేశ్వరావు టోపీ,గంగుల శ్రీను,కర్రి శ్రీను, రాయసాహెబ్, ఎండి హుసేన్, మాడి శోభన్, ఎండి కేషన్, యెస్ సురేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్, మూగల రాము, బియ్యని శ్రీను, వంశీ,,తదితరులుపాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ ప్రభల కుండ ముందస్తు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 14,(నిజం న్యూస్). మహబూబాబాద్ నియోజకవర్గంలోనిగూడూరు మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సీజనల్ వ్యాధులు ఫీవర్ సర్వేల పై తీసుకుంటున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు,సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ , తదితర వైరల్ ఫీవర్స్ ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలో ఏ ఎన్ ఏం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు, నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ఆదేశించారు, ఆస్పత్రిలోని సిబ్బంది వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఆసుపత్రి ప్రాంగణంలో ల్యాబ్, మెడిసిన్ స్టాక్ వివరాలను తనిఖీ చేశారు,ఆయన వెంట హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్న, డాక్టర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్పీతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,(నిజం న్యూస్) గురువారం మహబూబాబాద్ పట్టణం, ఎన్టీఆర్ స్టేడియం లో జరగబోయే 78 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎస్.ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేపు జరిగే వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేసిప్రసంగిస్తారన్నారు.వేడుకలకు వచ్చే స్వతంత్ర సమరయోధులు, పుర ప్రముఖులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, అతిథులకు ప్రోటోకాల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని, గ్రౌండ్లో సానిటేషన్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని రోడ్ల భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అభివృద్ధిపై ఫోటో ఎగ్జిబిషన్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమల నిర్వహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, జడ్పీ సీఈవో నర్మదా, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డి ఏ ఓ అభిమన్యుడు, డిహెచ్ఓ మరియన్న, స్థానిక తాసిల్దార్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

ముస్లీంల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- డోర్నకల్ ఎమ్మెల్యే విప్ డా.రామచంద్రనాయక్

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 14 నిజం న్యూస్ ముస్లీంల అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని డోర్నకల్ ఎమ్మెల్యే విప్ డా.రామచంద్రనాయక్అన్నారు. బుధవారం మరిపెడ పట్టణం లోని హౌజింగ్ బోర్డు సీతారంపురం లోని మస్జిద్-ఎ-రహమానియ్యాc సదర్ కమిటీ ఆధ్వర్యంలో "ఆత్మీయుల ఐక్యత సమ్మేళనం" సభ ఇండోర్ స్టేడియంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్ర నాయక్ ,ఎం బి టి రాష్ట్ర అధ్యక్షుడు అంజాతుల్లా ఖాన్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో, రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు.గత ప్రభుత్వం ముస్లింలను మోసం చేసిందన్నారు .హౌజింగ్ బోర్డు మజీద్ నిర్మాణం కోసం తమ దృష్టికి వచ్చిదన్నారు. పరిశీలించి నిర్మాణానికి కృషి చేస్థామన్నారు. ముస్లింల పలు సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ముస్లిం సోదరులకు అన్ని వేళల ప్రభుత్వం అండగాఉంటుందన్నారు.జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి,రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు రఘువీరా రెడ్డి,టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, ఫైజల్,రాంలాల్,అంబారిష,బది ఉజ్జమా,సాదిక్,సాజిద్,సర్వర్,యాకూబ్ పాషా, ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఉన్న రోడ్డును మరమ్మత్తులు

- మానవత్వం చాటు కున్న గ్రామస్తుడు.

మహబూబాబాద్ జిల్లా, గార్ల, ఆగస్టు 14, నిజం న్యూస్బీ-గార్ల మండలం బుద్ధారం గ్రామంలోని రోడ్డు గత కొన్ని నెలల నుంచి బుద్ధారం నుండి డోర్నకల్ గార్ల సుధూర ప్రాంతాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బందులు జరుగుతుండగా మరియు ప్రస్తుతం వస్తున్న కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం మోకాల్ల లోతు గుంటలు పడి వాహనాలు దెబ్బ తినడం రాకపోకలకు అంతరాయం జరుగుతుండగా చెందిన బుద్ధారం గ్రామ నివాసి, ప్రముఖులు, కాంగ్రెస్ సీనియర్, రైతు నాయకులు, రావూరి వెంకట్రామయ్య కుమారుడు కిషోర్, ఖమ్మంలో గ్రానైట్ వర్క్ పనిచేస్తూ అనేకమందికి జీవనోపాధి కల్పిస్తున్న, రావూరి కిషోర్ అట్టి రోడ్డు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వతహాగా స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరుగుతుంది. వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించిన కిషోర్ బాబుని బుద్ధారం పంచాయతీ ఇతర గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో వాటా ఇవ్వాలి: ఐ.ఫ్ .టి. యు

రామగుండం ఆగస్టు 14 ,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని, డైరెక్టర్ ఎన్ .వీ. కే శ్రీనివాస్ కు, ఐఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న వినతి పత్రం ఇచ్చారు. గోదావరిఖని ఇల్లందు గెస్ట్ హౌస్ లో డైరెక్టర్ ను మంత్యాదవ్యార్వకంగా కలిశారు. సింగరేణిలో అతి తక్కువ వేతనాలతో ఎక్కువ శ్రమను ఉపయోగించుకుంటున్న, యాజమాన్యం ఉత్పత్తిలో భాగస్వామ్యులుగా.. ఉన్న కాంట్రాక్టు కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని వారు వినతిపత్రం అందజేశారు.

శ్వాస సమస్యతో పుట్టిన కవలలను ఎంజిఎమ్ కి తరలింపు

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు14: భూపాలపల్లి జిల్లా వంద పడకల ఆసుపత్రిలో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఆపరేషన్ చేసి కవలలను తీసారు. 108 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ సమాచారం ప్రకారం.. మారపాక దివ్య భర్త రాజేందర్, గ్రామం లింగాపూర్, మండలం మహముత్తారం, పురిటి నొప్పులతో భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి కాన్పుకు రాగా డాక్టర్లు సిజేరియన్ చేశారు. దివ్యకి కవల(మగ) పిల్లలు జన్మించారు. వారు బరువు తక్కువగా ఉండడం అందులో ఒకరికి శ్వాస సమస్య ఉండడం వలన డాక్టర్లు ఎంజిఎం కి రిఫర్ చేశారు. ఈ మగ పిల్లలు ఇద్దరినీ భూపాలపల్లి నియోనేటల్ అంబులెన్స్ ద్వారా ఆక్సిజన్ అందిస్తూ ఎంజీఎం వరంగల్ కు తరలించడం జరిగింది. ఇందులో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సతీష్, పైలెట్ రియాజ్ ఉన్నారు

500 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు14: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో 500మీటర్ల జాతీయ జెండాతో హర్ తిరంగా యాత్రను విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పలువురు నేతలు చేపట్టారు. హనుమాన్ దేవాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. భూపాలపల్లి జిల్లాలో విద్యార్థులతో పాటు పలువురు నేతలు, ఇతర కార్మికులు సైతం పాలుపంచుకున్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవడం మన గొప్పతనంగా భావించాలని ఏబీవీపీ నాయకులు కోరారు.

బోనాల పండుగ సందర్భంగా విశ్వ శాంతి విద్యార్థుల సంబరాలు

గార్ల, ఆగస్టు 13, నిజం న్యూస్:- గార్ల మండలంగార్ల మండలం లోని విశ్వ శాంతి విద్యాలయం లో ఆగష్టు, 13,న బోనాల పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించినారుకాళికామాత, రేణుక ఎల్లమ్మ, దుర్గమ్మ, మీనాక్షి, అమ్మయిలైన విద్యార్థునులైన, అమ్మ వారుల వేషధారణ, మరియు అబ్బాయిలు అయిన విద్యార్థులు, పోతురాజుల వేషధారణ లతో అలరించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి దుర్గా ప్రసాద్, బీరవేలి సంజీవ రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ జీ -వన్ ఎస్టేట్ అధికారకి ఘనంగా.. స్వాగతం పలికిన అధికారులు

రామగుండం ఆగస్టు 14 ,నిజం న్యూస్. ఆర్ జీ-1 ఏరియాకు నూతన ఎస్టేట్ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్ కుమార స్వామి (డీజీఎం) నీ ఎస్టేట్ డిపార్ట్ మెంట్ అధికారులు, సిబ్బంది వారికి పుష్పగుచ్చం అందించి, స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమంలో.. ఎస్టేట్ మేనేజర్ సాంబశివరావు, జూనియర్ అసిస్టెంట్ అనిత, సుమన్, రాజేందర్ పాల్గొన్నారు.

ఆర్ జీ -1జీఎం ని ఘనంగా సన్మానించిన డబ్ల్యూ పిఎస్ అండ్ జిప స్పోర్ట్స్ అకాడమీ

రామగుండం ఆగస్టు 14 ,నిజం న్యూస్. ఆర్ జి -వన్ ఏరియాకు నూతన జిఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన డి లలిత్ కుమార్ ని, రామగుండం ఏరియా- 1, డబ్ల్యూపిఎస్ అండ్ జి ఏ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో.. జి ఎం ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ కో ఆర్డినేటర్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి, బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్, శ్రావణ్ కుమార్, వీరారెడ్డి ,సంతోష్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారినీలు పాల్గొన్నారు.

ఎంఈఓ పూల్చంద్ ఆస్తుల పై ఏసీబీ దాడులు నిర్వహించాలి

- లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్.
- గత కొంతకాలంగా 8 మండలాలకు ఎంఈఓ గా వీధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈఓను తక్షణమే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి.
- ఇప్పటికీ ఇలాంటి అవినీతి అధికారులును సస్పెండ్ చేయకపోతే- పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.
- లంబాడి బిడ్డ అనే సెంటిమెంట్ తో గిరిజన జిల్లాలో వసుళ్ళకు పాల్పడుతున్న ఎంఈఓ.
- అక్రమ డిప్యూటేషన్ ఇస్తూ యధాచగా దందా కొనసాగిస్తున్న ఎంఈఓ.
- లంబాడి బిడ్డ అయిన అగ్రకుల బిడ్డ అయిన అవినీతి చేస్తే సహించేది లేదు.చట్టం ముందు అందరూ సమానమే.
- ఇది ఆరోపణ కాదు, ఆధారాలతో నిరూపిస్తాం. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలి.
- అన్ని మండలాల అవినీతి అధికారుల చిట్టా వుంది - త్వరలో ప్రజాక్షేత్రంలో బయట పెడతాం.
- శివ వర్మ నాయక్. లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,(నిజం న్యూస్)మహబూబాబాద్ మండల ఎంఈఓ పుల్చంద్ ను తక్షణమే సస్పెండ్ చేసి అతని ఆస్తుల పై సమగ్ర విచారణ జరిపించాలి అని(లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ అనుబంధం) ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివ వర్మ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివరాల్లోకి వెళ్తే ఎంఈఓ పుల్చంద్ 8 మండలాలకు ఇంఛార్జి వహిస్తూ గిరిజన ప్రాంతం లో గిరిజనుడు అనే ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్నాడని తెలిపారు.డోర్నకల్ మండలంలోని తనకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం , ఈ మండల విద్యాశాఖ అధికారి తనకు ఇష్టం వచ్చినట్టు అక్రమ డిప్యూటేషన్ ఇస్తూ గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అని అవేదన వ్యక్తం చేశారు.డోర్నకల్ మండలంలోని టీచర్ల సర్దుబాటు విషయంలో తనకు అనుకూలమైన ఉపాధ్యాయ సంఘంకు, టీచర్లకు అక్రమంగా సర్దుబాటు చేయడం జరిగింది.ఎంపీపీఎస్ డోర్నకల్పాఠశాలలో 46 మంది విద్యార్థులకు 4 గురు ఉపాధ్యాయులు ఉన్నారు.కానీ ఎం ఈ ఓ అదే పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను అక్రమ డిప్యుటేషన్ వేసినారు.ఎంపీపీస్ రావిగూడెం పాఠశాలలో 51 మంది విద్యార్థులకు1 టీచర్ మాత్రమే వున్నారు.కానీ ఈ పాఠశాలలో ఏ ఒక్కరికి డిప్యూటేషన్ ఇవ్వలేదు.ఎంపిపి పకీర తండా పాఠశాలలో 35 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. కానీ ఎవరికీ డిప్యూటేషన్ ఇవ్వను అని అన్నారు.ఎంపీపీఎస్ హూన్య తండాలో పాఠశాలలో 22 మంది విద్యార్థులకు ఒక టీచర్ వున్నాడు.సింగిల్ టీచర్ వున్నాడు. డిప్యూటేషన్ ఒకరిని కూడా వేయలేదు.ఎంపీపీఎస్ దుబ్బా తండా పాఠశాలలో 20 మంది విద్యార్థులకు ఒక సింగిల్ టీచర్ వున్నాడు.. డిప్యూటేషన్ ఎవరిని వేయాలేదు.వర్క్ అడ్జస్ట్మెంట్ తీసుకున్న ఉపాధ్యాయులకు సీనియారిటి పాటించకుండా కేవలం సీనియర్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ చేయడం జరిగింది.ఇది నిబంధనలకు విరుద్ధం.ఎంపీపీఎస్ డోర్నకల్ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, ఎంఈఓ పుల్చంద్ తో పాటు, ఎం ఎన్ ఓ, ఎంపీపీస్ డోర్నకల్ పాఠశాలలో వినోదాలు చేసుకోవడం జరుగుతున్నది.డోర్నకల్ మండలంలో విద్యావ్యవస్థ రోజురోజుకీ అధ్వాన పరిస్థితిలో దిగజారుతున్నది, ఇది కేవలం ఎంఈఓ పుల్చంద్ వచ్చినప్పటి నుండి ఇతని హయంలో 12 పాఠశాలలో మూసివేయడం జరిగింది.డోర్నకల్ మండలంలో ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడం వలన ప్రవేట్ పాఠశాలల ఆగడాలు కూడా మి మితమిరిపోతున్నాయని తెలిపారు. ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాడు తెలిపారు.ఎంఈఓ అండ దండలతోటి ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించడం లేదని అవేదన వ్యక్తం చేశారు.మండల కోఆర్డినేషన్ మీటింగ్లో సైతం కేవలం ఒక్క పిఆర్టియు యూనియన్ తరపున నలుగురు పాల్గొంటున్నారు, కానీ కోఆర్డినేషన్ మీటింగ్లో ప్రతి యూనియన్ నుండి ప్రెసిడెంట్ అండ్ సెక్రటరీ పాల్గొనాలి.ఇలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న, ఎంఈఓపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అతని ఆస్తులపై సిబిసిఐడి దాడులు నిర్వహించాలని డిమాండ్ చేసారు.ఈ చర్యలు ఉద్యమం ఉధృతం కాకముందే చర్యలు తీసుకోకపోతే.రోజుకో కొత్త కథనాలు ప్రజల ముందు వివరిస్తామని, దీని ద్వారా ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని అది రాకుండా చూడాలని శివ వర్మ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఓ జిల్లా నాయకులు భూక్యా తరుణ నాయక్,పట్టణ నాయకులు ఆదిత్య నాయక్, బదావత్ సాయి రామ్, తేజావత్ యశ్వంత్, గుగులోతు సాగర్,సిద్ధార్థ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట నియోజకవర్గ బి జే వై ఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ అభియాన్ ర్యాలీ

- బీజేపీ నాయకులు డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 14(నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి గారి సూచనల మేరకు మరియు రాష్ట్ర,జిల్లా బీజేవైఎం ఆదేశాలనుసారం హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గ బీజేవైఎం ఆధ్వర్యంలోతిరంగ యాత్ర అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్ చౌరస్తా వరకు 75 అడుగుల పొడవుతో వున్నా జాతీయ జెండా తో దాదాపు 300 మంది యువతతో తిరంగ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ సీతారాం నాయక్ వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , కంటేస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు గారు, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ గారు,మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి గారు ,%ూ% మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పోరాడి అమరులైన త్యాగాలను గుర్తు చేస్తూ మరియు దేశాన్ని ఏకం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని దేశం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, మన లిప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దృక్పథాన్ని సాకారం చేసే దిశగా దేశాన్ని నడిపిస్తున్నారని ప్రతీ ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు. ప్రతీ ఒక్కరు ఆగస్టు 15న తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ మరియు మండల అధ్యక్షులు, నర్సంపేట పట్టణ కౌన్సిలర్స్,జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు బీజేవైఎం కార్యకర్తలు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

ప్రజల కోసం పని చేయండి...

- ప్రజలు సమస్య తో వస్తే వెంటనే స్పందిచి పరిష్కారం చేయండి.
- అధికారుల తీరుపై ఆగ్రహం.
- విద్యార్థుల విషయంలో స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు ఆజాగ్రత్త వహించొద్దు.
- ప్రజల విషయంలో అధికారులు ఆజాగ్రత్తగా ఉంటే వహిస్తే చర్యల తప్పవు.
- వన మహోత్సవ కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్క బ్రతకల్సిందే.
- గ్రామ స్థాయి అధికారులు ప్రతి ఒక్క ఇంటికి ఒక మొక్కను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.
- మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,(నిజం న్యూస్) మహబూబాబాద్ నియోజకవర్గంలో నినెల్లికుదురు మండల కేంద్రంలో అధికారుల జనరల్ బాడీ రివ్యూ మీటింగ్ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ .ప్రజా ప్రభుత్వంలో అధికారుల తీరుపై ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు వచ్చిన సహించేది లేదని ఉపేక్షించేది లేదని వారిపైన కటిన చర్యలు ఉంటాయని మందలించారు, ముఖ్యంగా ఈ వర్షాకాలంలో విద్యుత్ విషయంలో గాని వైద్యం విషయంలో గాని నిత్యం ప్రజలతో మమేకమై ఉండి పనిచేయాలని వారి యొక్క స్థితిగతులను నిత్యం పర్యవేక్షించాలని వారికి ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు వైద్య సిబ్బందికి అధికారులకుసూచించారు,అధికారి మీద ప్రజల నుండి కంప్లైంట్ వచ్చిన ఉపేక్షించబోనని వారిపైన తగు చర్యలు వెంటనే ఉంటాయన్నారు, ఉద్యోగులకు ఎలాంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రతినెల రివ్యూ మీటింగ్ ను మండల కేంద్రాల్లో నిర్వహిస్తానన్నారు, నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉండాలన్నారు విధులకు రాకుండా ఇంటికాడ ఉండి స్థాయి ఉద్యోగులతో పని చేపిస్తమంటే వారి పైన వేటు తప్పదన్నారు.ఈ కార్యక్రమం అనంతరం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఏ సమస్య పైన అయినా సరే ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని ఆ పనిని వెంటనే జరిగేలా చొరువచూపాలని అధికారులకు హెచ్చరించారు. ప్రజల కు ఎలాంటి సమస్యలు వచ్చినా సరే అధికారులను వెంటనే స్పందించాలన్నారు. లేని యెడల ఉపేక్షించేది లేదని వారిపైన కచ్చితంగా చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా అహర్నిశల అధికారులు కృషిచేసి పని చేయాలన్నారు లేనిచో వారిపైన కఠిన చర్యలు ఉంటాయని కచ్చితంగా అధికారులు ప్రజల పక్షాన నిత్యం పనిచేయాలన్నారు. వారి నుండి ఎలాంటి కంప్లైంట్స్ నా దరికి రాకుండా అధికారులు సక్రమంగా పనిచేయాలన్నారు.మన మహోత్సవ కార్యక్రమంలో నాటిన ప్రతి ఒక్క బ్రతకాల్సిందే ఏదో ఫోటోలకు ఫోజులిచ్చే కార్యక్రమాలను మానుకోవాలన్నారు. ప్రతి ఊరిలో ప్రతి ఇంటికి చర్యలు చేపట్టాలనీ గ్రామ స్థాయి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమానికి మండల ప్రభుత్వ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు ఇలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్,వైద్య అధికారులు, రెవెన్యూ శాఖ , వారు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు నాయకులు , మాజీ సర్పంచ్లు జెడ్పిటిసి లు ఎంపిటిసి లు, మార్కెట్ ప్రస్తుత చైర్మన్లు మాజీ చైర్మన్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మాటలను వక్రీకరించడం సిగ్గుచేటు

- గులాబీ మీడియా అసత్య ప్రచారాలను మానుకోవాలి..
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..



చెన్నారావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 14(నిజం న్యూస్) బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాటలను టిఆర్ఎస్ నాయకులు వక్రీకరించడం సిగ్గుచేటని చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పేర్కొన్నారు. నేడు ఎంపీ బలరాం నాయక్ పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్యపు ప్రచారాలపై మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగించిన ఎంపీ బలరాం నాయక్ మాటలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం నీతిమాలిన చర్య అని మండిపడ్డారు.గిరిజన ఎంపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక గులాబి మీడియా బిఆర్ఎస్ నాయకులు ఎంపీ బలరాం నాయక్ ప్రసంగంలో రైతు రుణమాఫీలో బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఎండగడితే దానిని వక్రీకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో అబాసుపాలు అయ్యారని ఎంపీ బలరాం నాయక్ పై గులాబి మీడియా బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని ఇలాంటి అసత్యపు ప్రచారాలు మానుకోకపోతే బిఆర్ఎస్ నాయకులకు గుణపాఠం చెప్పి తీరుతామని ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ హెచ్చరించారు...

కాబాను సందర్శించాలనేది ప్రతి ముస్లిం జీవిత కల

- మజీద్ ఏ అర్ఫత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్
- హాజ్ యాత్రకు బయలుదేరిన అబిద్ కు ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 14(నిజం న్యూస్)జీవిత కాలంలో ఒక్కసారైన మక్కాలోని కాబాను సందర్శించాలనేది ప్రతి ముస్లింల సంప్రదాయం అని మజీద్ ఏ అర్ఫత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ అన్నారు.ఇల్లందు నుంచి హజ్ యాత్రకు బయలుదేర హబీబ్ ను బుధవారం కొత్తగూడ మండల కేంద్రంలోని మజీద్ ఏ అర్ఫత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ ఆధ్వర్యంలో ముస్లిమ్ సోదరులు కొత్తగూడ చేరుకునే ముందుగానే ఎదురు ఎల్లి పాదయాత్రతో జాతీయ జెండాలతో హిందుస్థాన్ జిందాబాద్ నినాదాల పలుకుతూ ఘనంగా స్వాగతం పలికారు ముస్లిం సోదరులు అభిద్ ను ఇమామ్ ముదస్సిర్,ఎండి యాకుబ్ పాషా, షేక్ పాషా, అక్బర్ పాషా,గౌస్ పాషా,షైక్ సల్మాన్,సయ్యద్,అంజత్ పాషలు పూల మాలలు వేసి శాలువాతో సన్మానం చేశారు .ఈ సందర్భంగా అజ్మీర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నుండి తొమ్మిది వేల కిలోమీటర్ల కొన్ని రాష్ట్రాలు మూడు దేశాలు దాటుతూ సుదీర్ఘ ప్రయాణం ఇరాన్, ఇరాక్,కువైట్, దేశాలు దాటుతూ సౌదీఅరేబియా నుండి హజ్ యాత్రకు పది నెలల కటోర పాద యాత్ర పూర్తి చేసుకొని హజ్ యాత్రలోని కాబా దర్శనం చేసుకోవడం సంతోషం అని అన్నారు.వ్యక్తి జీవితకాలంలో ఒక్క సారి అయినా హజ్ యాత్రను దర్శించుకోవాలని ఇస్లాం సిద్దాంతం ప్రస్తుతం ఆర్థికంగా ఉన్నా వాళ్ళు హాజ్ యాత్రను దర్శించుకుంటున్నారు ప్రస్తుతం సంప్రదాయం అయినప్పటికి కూడా హజ్ యాత్ర సమయంలో వెల్లేవారని సమాజానికి సమాజానికీ ఒక సందేశాన్ని ఇవ్వాలని తన తపనతో ఈ సాహస యాత్రను చేపట్టడం సమాజంలో స్వార్థం పెరిగి సాటి మనిషి అనికూడా చూడ కుండా ఆస్తుల డబ్బుల కొరకు అన్న, చెల్లి అని చూడకుండా దాడులు అక్రమాలు జరుగుతున్నాయి ప్రజలలో స్వార్థం తగ్గి సాటి మనిషిపై అభిమానం పెరిగి దైవ భక్తి నిండాలని సాహసమైన కటోరా పాదయాత్రను కొత్తగూడ ప్రాంతం నుండి వెళ్ళడం ప్రాంత ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో సద్దాం,ఇమ్రాన్,అసిఫ్,కొత్తగూడ, గంగారం మండల ముస్లీమ్ లు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గుగను ల లో ముందస్తు.. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

రామగుండం ఆగస్టు 14, నిజం న్యూస్.బొగ్గు గనుల్లో ముందస్తుగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువ.రసమల్ల కిరణ్ మరియు సుధాకర్ ఆధ్వర్యంలో..1 ఇంక్లైన్ అభిమానుల ఆధ్వర్యంలో సాయికుమార్ ఆధ్వర్యంలో జిడికే 2 ఇంక్లైన్ 11 ఇంక్లైన్ రసమల్ల కిరణ్ , సుధాకర్ ఆధ్వర్యంలో .. 2ఏ ఇంక్లైన్ సంపత్ , కిరణ్ ఆధ్వర్యంలో ఓసీపీ 5 రామకృష్ణ ఆధ్వర్యంలో.. వర్క్ షాప్ రాజేందర్ ఆధ్వర్యంలో ..ఏరియా హాస్పిటల్ సుశీల ఆధ్వర్యంలో ..అన్ని గనులలో.. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిని చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ ఎన్ టి యు సి నాయకులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

చందుర్తి ఆగస్టు 14(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు సీఎం సహాయనిధి చెక్కులను మండల అధ్యక్షులు చింత పంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ లు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4 లక్షల 42000 (నాలుగు లక్ష నలభై రెండు వేలు) ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. దానికి కృషి చేసినటువంటి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదిరులు పాల్గొన్నారు...

మైనార్టీ మహిళల కోసం కుట్టు మిషిన్లు త్వరలో పంపిణీ

- డిసిసి మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 100 చొప్పున నిరుపేద మైనార్టీ మహిళల కోసం కుట్టుమిషన్లు మంజూరు అయ్యాయని మొత్తం 500 కుట్టుమిషన్లు జిల్లాకు వచ్చాయి వాటిని జిల్లాలోని నియోజకవర్గాల ఎంపీడీవోల, మున్సిపల్ కమిషనర్లకు అందజేశారు. ఇంతలోనే ఎన్నికల కోడ్ రావడం తో లబ్ధిదారులకు పంపిణీ జరగలేదు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ మాట్లాడడం జరిగింది అన్నారు.రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో కుట్టు మిషన్ల పంపిణీ చేసే చర్చలు జరుపుతున్నామని ఈ నెల ఆఖరిలోపు లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేసే చర్యలు చేపడతాముఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదు అని లబ్ధిదారులందరికీ కుట్టు మిషన్లు అందుతాయని తెలిపారు.

రైతు ఋణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బుధవారందుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో రైతు ఋణమాపీ పథకం ద్వారా లబ్ది పొందిన రైతులకు ఋణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి తెల్లం సీతమ్మ, సొసైటీ చైర్మన్ కివిడి ఎల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు, శ్రీనుబాబు, బొల్లి. వెంకట్రావ్, బొల్లి. సూర్యచంద్రరావు, కాలువ. పూర్ణయ్య, పిసోడి. వెంకటేశ్వర్లు, పాయం.చలపతి రావు, సొసైటీ సీఈఓ బిందు, స్టాఫ్, గంగరాజు, సురేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ భద్రాచల మండల కమిటీ ఆధ్వర్యంలో

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిది, సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలోఘనంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.పిలుపుమారకు స్వతంత్ర సమరయోధులైన. తాత గుడి సెంటర్లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహమును నీటితో కడిగి చుట్టుపక్కల ప్రాంతమును పరిశు

- భ్రపరిచినాము.పూలమాలలతోఅలంకరించినివాళులర్పించినాము.పాత మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని సుభ్రపరిచినాము పువ్వులమాలలతోఅలంకరించినాము.అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్.విగ్రహాన్ని పరిశుభ్రపరిచి పూలమాలతో అలంకరించినాము. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ మాట్లాడుతూ. నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వాతంత్రం కోసం. పోరాడి ప్రాణాలు త్యాగం చేసినా మహాపురుషులను స్మరించుకొని.వారి త్యాగాలు నేటి తరానికి తెలియాలనే ఉద్దేశంతో. హర్ గర్ తిరంగా అభియాన్. పేరుతో స్వతంత్ర ఉత్సవాలు జరుపుకోవడం ముఖ్య ఉద్దేశం. జాతీయ జెండాలను పట్టణములో ప్రతి ఇంటికి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ. మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు. సీనియర్ నాయకులు. నిడదవోలు నాగబాబు. ఆవుల సుబ్బారావు. మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్.జిల్లా కార్యదర్శి అన్నం హరీష్. యువమోర్చా పట్టణ నాయకులు.అన్నం సాయి లక్ష్మణ్. మోహన్ కృష్ణ. ఓ సాయి. యువరాజ్. దినేష్. గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్. ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు. సమీరా. మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్. కొంజర్ల ముక్తేశ్వరరావు. మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్. వనమా వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

లంకపల్లి లో వైద్య శిబిరం

పెనుబల్లి :ఆగస్టు 14 (నిజం న్యూస్) సీజనల్ వ్యాదులు వ్యాపించటంతో బుధవారం లంకపల్లి గ్రామంలో వైద్య శిబరం . ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లంకాసాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో గ్రామములో డ్రై డే నిర్వహించి ఏ ఏ యన్ యంలు ఆశలు వర్కర్స్ ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయటంజరిగింది.గ్రామపంచాయతి నందు వైద్య శిబిరం నిర్వహించి 62 మందికి వైద్య చికిత్సలు అందించడం జరిగినది 26మందికి రక్త నమూనాలు సేకరించి లేబరేటరీ కి పంపించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ మెడికల్ క్యాంప్ లో ఫీవర్ తో ఉన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి చికిత్సలు అందించినారు.పంచాయతి సెక్రెటరీ, జీపి సిబ్బంది తో నీరు నిల్వ ఉన్న గుంతల లలో ఆయిల్ బాల్స్ వేయటం జరిగింది. లంకపల్లి లో ఉన్న ప్రవేటు రక్త పరీక్ష కేంద్రంను ఆర్ యం పి ల ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ ను సందర్శించి వారిని అర్హత కు మించి చికిత్స చెయ్యవద్దు అని చెప్పటం జరిగినది ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిరణ్ గారు సిబ్బంది సుగుణ దేవి హెల్త్ సూపర్వేజర్ బి.నాగేశ్వరరావు.. బాషిర్ రుద్దిన్, నిర్మల,వికీతా హెల్త్ అసిస్టెంట్ రవి కరీమ్,నాగశేషమ్మ..నాగమణి రమాదేవి,నాగమణి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

151 బెటాలియన్ ఆధ్వర్యంలో ఇంటింటా త్రివర్ణ పతాకం రెపరెపలు...

- ప్రతి అభివృద్ధికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం.. 151 సెంటర్ ఫోర్స్ కమాండెంట్ రాజీవ్ కుమార్

చర్ల ఆగస్టు 14(నిజం న్యూస్) మండల పరిధిలోని కలివేరు 151 సిఆర్పిఎఫ్ బెటాలియన్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండెండెంట్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కలివేరు సత్యనారాయణపురంలో ప్రచారం నిర్వహించారు. 78వ స్వాతంత్ర దినోత్సవం151 బెటాలియన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండెంట్ రాజ్ కుమార్ ద్వితీయ కమాండెంట్ సండే నితిన్ శివదాస్ నేతృత్వంలో హర్ ఘర్ త్రివర్ణ పతాకం ఇంటింటా ప్రసారం నిర్వహించి పాఠశాలల్లోనూ త్రివర్ణ పతాకం ఎగరవేశారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కమాండెంట్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని ఉజ్వలంగా మార్చుకోవాలని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని మీకు అన్ని విధాల సహాయం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు కేంద్ర రిజర్వ్ పోలీస్ రాష్ట్ర పోలీస్ దళం ప్రతి అభివృద్ధి పనికి సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రజా సంక్షేమం ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయం అందించడమే మా లక్ష్యం మన్నారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శుభం కుమార్ ఇన్స్పెక్టర్ అభిషేక్ చౌదరి జవాన్లు సిఆర్పిఎఫ్ సిబ్బంది కలివేరు గ్రామపంచాయతీ సర్పంచ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

హెూరెత్తిన'' హర్ ఘర్ తిరంగ

- 212 బెటాలియన్, సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామ జిల్లా ఎటపాక మండలం212 బెటాలియన్, సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ తో హెూరెత్తించారు."హర్ ఘర్ తిరంగ" 2024 "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమం ఈనెల 09నుండి 4 బుధవారం వరకు భారత ప్రభుత్వం యొక్క సాంస్కృతిక పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ క్రమంలో బుధవారం నాడు సి.ఆర్.పి.ఎఫ్. 212 బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ (యట్టపాక గ్రామం) బ్యానర్‌పై బైక్ ర్యాలీని ప్రారంభించి, ఆంధ్ర ప్రదేశ్, అల్లూరి సీతారాం రాజు జిల్లా, స్థానిక గ్రామస్తులు,నవోదయ విద్యాలయవిద్యార్థులు,ఉపాధ్యాయులతో ప్రభాత్ పేరి జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది కాకుండా, భారతీయ త్రివర్ణ పతాకాన్ని గ్రామస్తులు, పిల్లలకు పంపిణీ చేశారు."హర్ ఘర్ త్రివర్ణ" కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ, క్యాంపస్, సమీపంలోని ఇళ్లలో అమర్చారు. ఈ కార్యక్రమం దీపక్ కుమార్ ,శ్రీవాస్తవ,కమాండెంట్-212 బెటాలియన్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఇందులో గజేంద్ర బహదూర్ సింగ్, దినేష్ కుమార్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్,అజయ్ కుమార్, సునీల్ ఖించి, డిప్యూటీ కమాండెంట్, సబార్డినేట్ అధికారులు, సైనికులు అందరూ పాల్గొన్నారు. బెటాలియన్‌కు చెందిన వారు హాజరయ్యారు.కార్యక్రమం ముగింపులో, హాజరైన వారందరికీ ఫలహారాలు మరియు స్వీట్లు మొదలైనవి కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో సుమారు 400 మంది పిల్లలు, ఉపాధ్యాయులు, స్థానిక గ్రామస్తులు మరియు సైనికులు ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇది కాకుండా,.భారతీయ త్రివర్ణ పతాకాన్ని 12/08/24 మరియు 13/08/2024 తేదీలలో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పరిధిలోని దబ్బమార్క గ్రామం నుండి పోటాక్‌పల్లి మరియు కిస్టారం గ్రామం వరకు ప్రభాత్ పేరీని తీసివేసి పంపిణీ చేయడంతోపాటు బైక్ ర్యాలీ కూడా నిర్వహించారు.

అబద్ధాలు ప్రచారం చేయటం లో బి ఆర్ యస్ పార్టీ దిట్ట

- యం యల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి /పెనుబల్లి : ఆగస్టు 14 (నిజం న్యూస్) నీళ్లు, నిధులు, నియామకాలు అని ఉద్యమం చేసి సాధించిన తెలంగాణా లో వాటి పట్ల నిర్లక్ష్యం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ ని మంత్రులని విమర్శించే అర్హత లేదని సత్తుపల్లి యం యల్ ఏ మట్టా రాగమయి దయానంద్ విమర్శించారు. బుధవారం క్యాంప్ ఆఫీస్ లో విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ నాయకులు హరీష్ రావు,కే టి ఆర్ సీతారామ ప్రాజెక్ట్ పై చేసిన అబద్దపు, నిరధారణ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సీతారామ ప్రాజెక్ట్ గత పాలన కాలంలో పనులు కుంటుపడి సకాలంలో పనులు జరక్క నిధులు రాక సీతారామ ప్రాజెక్ట్ ను ఆనాడు పట్టించుకున్న నాయకులు ఖమ్మం జిల్లా లో లేరని ఆమె ఏద్దేవా చేశారు. జిల్లా రైతుల 100 సంవత్సరాలు కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీతారామ ప్రాజెక్ట్ సాకారం కోసం కృషి చేశారన్నారు ఈ ఉమ్మడి జిల్లా లో రాష్ట్ర మంత్రి శ్రీ తుమ్మల కృషి గడప, గడప కు తెలుసు అని,తుమ్మల అనుభవం తో కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో ప్రతి క్షణం సీతారామ ప్రాజెక్ట్ గురించి అధికారులు తో మాట్లాడి వాటి పనులు త్వరగా పూర్తి స్థాయిలో పనులు జరిగేలా పరిశీలించి ప్రాజెక్ట్ ఈరోజు ప్రారంభోత్సవానికి వచ్చింది అంటే ఆ ఘనత తుమ్మల నాగేశ్వరావు కే దక్కుతున్నదని అని యం యల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. సియం రేవంత్ రెడ్డి, శ్రీ తుమ్మల పట్టువదలని అపర భగీరదులని అని తెలిపారు.... గోదావరి జలాలు మన ప్రాంత పొలాలకు నీళ్ళు అందితే మరో కొనసీమ గా మారి రైతుల జీవితాల్లో మరో సువర్ణ అధ్యయనం మొదలు అవుతుంది అని దానికి నాంది మంత్రి తుమ్మల మాత్రమే అని యం యల్ ఏ తెలిపారు.ఇకనైనా బి ఆర్ యస్ పార్టీ నాయకులు కల్లబొళ్ళు మాటలు కట్టబెట్టి తప్పుడు మాటలు, ఆరోపణలు మానుకొని క్షమాపణ చెప్పాలని సూచించారు ఖమ్మం జిల్లా మంత్రులపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోము అని హెచ్చరించారు.బి ఆర్ యస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.విలేకరుల సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..లి

సీఎం రేవంత్ రెడ్డి సభనినుజయప్రదం చేయండి

- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

ఆగస్టు 14 (నిజం చెపుతాం న్యూస్): వైరావైరా నియోజకవర్గ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రేపు15-08-2024 నాడు వైరా నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు,ప్రజాప్రతినిధులు అందరూ భారీ సంఖ్య లో పాల్గొని సభని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి అందరూ ఉదయం 11 గంటలకు సభ ప్రాంగణం వద్దకు చేరుకోగలరు వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

వేతనాలు చెల్లించేంతవరకు సమ్మె విరమించేది లేదు...

- కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి
- కొనసాగుతున్న ఆసుపత్రి కార్మికుల సమ్మె
- రెండవ రోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆస్పత్రి కార్మికుల వేతనాలను చెల్లించేంతవరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎం సంపూర్ణ మద్దతు ఇచ్చి అండగా నిలుస్తుందని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని రెండవ రోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మచ్చ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత మూడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉండటం వలన కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై, ఇంటి అద్దెలు కట్టలేక కిరాణా సరుకులు కొనలేక అప్పులు ఇచ్చేవారు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులు అనివార్య పరిస్థితులలో సమ్మెకు దిగినారని కనీస వేతనం 26,000 ఇవ్వాలని చెప్పి అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న పని భద్రత కల్పించాలని ఈఎస్ఐ సౌకర్యం పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న గత ప్రభుత్వంగాని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంగాని కార్మికుల సమస్యలను పెడచెవిన పెడుతున్నదని విమర్శించారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా కార్మికులకు ఏమి ఒరిగేది లేదని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు విడుదల చేసే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తారని దీనికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని భవిష్యత్తులో కూడా వారి పోరాటాలకు పూర్తిస్థాయి మద్దతు ఇస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సిఐటియు పట్టణ నాయకులు బి శరత్ బాబు, వైవి రామారావు ,పి సంతోష్, నాగరాజు ,లక్ష్మణ్ మరియు కార్మిక సంఘం నాయకులు రమాదేవి, రమణమ్మ, గీత ,నిర్మల, కుమారి, మెహబూబ్, నాగరాజు, నరసింహారావు, నరేంద్ర, భాస్కర్, రమేష్ మరియు కార్మికులందరూ పాల్గొన్నారు.

మోదీ పాలన లో మహిళల మాన.ప్రాణాలకు రక్షణ లేదు

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ
- మహిళా రక్షణ చట్టాలు కాగితాలకే పరిమితం
- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి
- అట్టహాసంగా ప్రారంభమైన ఐద్వా భద్రాచలం పట్టణ 12వ మహాసభలు

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో దేశంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవిట్టి సరళ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని చామర కామర్స్ భవనంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ల అధ్యక్షతన జరిగిన 12వ పట్టణ మహాసభకు ముఖ్య అతిథిగా బుగ్గ వీటి సరళ పాల్గొని మాట్లాడుతూపశ్చిమ బెంగాల్లో అత్యంత పాసవికంగా మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన మోడీ నోరు విప్పటం లేదని విమర్శించారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మూడు నెలల పాప నుండి 60 ఏళ్ల ముసలమ్మల వరకు ఎక్కడో ఒకచోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు చిన్నారులపై అగత్యాలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. దేశ సంపాదన మొత్తం అదాని అంబానీ లకే దారపోస్తూ దేశంలో రోజురోజుకీ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. మోదీ మూడోసారి అధికారం చేపట్టాక మైనార్టీ హక్కులపై మరింతగా దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలు నిర్మించేందుకు ఐద్వాసిద్ధంగా ఉందని అందులో భాగంగానే గ్రామస్థాయి నుండి ఆలిండియా స్థాయి వరకు మహాసభలు ప్రారంభిస్తున్నామని ఈ మహాసభలలో రానున్న రోజులలో మహిళా సమస్యల పరిష్కారానికి కావలసిన కార్యరూపాన్నిరూపొందిస్తున్నామని సరళ స్పష్టం చేశారు.మహిళా చట్టాలు కాగితాలకే పరిమితం మందలపు జ్యోతి జిల్లా కార్యదర్శిమహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతి ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ప్రత్యేక కార్యచరణ అంటూ ఏది రూపొందించలేదని ఆ ఫలితంగా రెండు రాష్ట్రాలలో కూడా మహిళలపై దాడులు రోజురోజుకీ అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతుంటే సంపాదన మాత్రం అంతకంతకు తగ్గిపోతుందని గృహినీలపై ఆర్థిక భారం అంతకంతకు పెరుగుతుందని అన్నారు. మహిళలకు విద్య ఉపాధి రాజకీయాలలో సమాన అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వాలు అధికారంలోకి చేపట్టాక హామీలు విస్మరిస్తున్నారని అన్నారు. అనేక మహిళా ఉద్యమాలకు కేంద్రమైన భద్రాచలం పట్టణ 12వ మహాసభ రెండు రోజులపాటు అట్టహాసంగా నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోబోతున్నామని జ్యోతి తెలిపారు. ఈ మహాసభ కి సీనియర్ నాయకురాలు నాటిన లీలావతి సంఘం జెండాను ఆవిష్కరించగా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మూడు సంవత్సరాల కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు ఈ మహాసభలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రాధా సక్కుబాయి మచ్చ రమాదేవి ఏజే గౌతమి పుణ్యవతి పూర్ణిమ గణపతి అమ్మ కనక తదితరులు పాల్గొన్నారు.

రెండు జెండా పండుగలలో తేడా

ప్రభుత్వ వైద్యానికి భరోసా కల్పిస్తా

- పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి.

- మౌలిక వసతుల కల్పనకు కృషి

– మాజీ ఎమ్మెల్యే,

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం, ఆగస్టు 14 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రభుత్వ వైద్యానికి భరోసా కల్పించే విధంగా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావకానను సూపరిండెంట్ అమేర్ సిద్ధిఖీ తో కలిసి అందుతున్న సేవలను రోగులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ డాక్టర్లు పేదలకు భరోసా కల్పించే విధంగా వైద్యాన్ని అందించాలని ఆయన సూచించారు. రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించి సరైన వైద్యం అందించాలన్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా మహేశ్వరం దవాఖానలో ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి వైద్యులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దవాఖానలో మౌలిక వసతుల కల్పనకు కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా ముందుకు వచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన వెల్లడించారు. అమెజాన్ సహకారంతో 50 పడకల దవాఖానగా మార్చే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. రెండు నెలల్లో మహేశ్వరం దవాఖానను నియోజకవర్గంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు సర్కారు దవాఖానలోనే వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజలు ఆర్ఎంపి, ప్రైవేటు ఆసుపత్రులకు పోయి డబ్బులను వృధా చేసుకోవద్దని ఆయన సూచించారు. వారంలో ఒకరోజు దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో ఒక మహిళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని అనడంతో ప్రైవేటు ఉద్యోగం తో పాటు పిల్లల చదువుకు అయ్యే ఖర్చును భరిస్తానని ఆయన తన మానవత్వాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్కారు దవాఖానాలకు మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, నాయకులు ప్రశాంత్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కూన యాదయ్య, పాండు నాయక్, రాజు నాయక్, రాఘవేందర్ రెడ్డి, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్, దోమ శ్రీనివాస్ రెడ్డి, కరోల్ల రాములు, అంద్యా నాయక్, గద గూటి జంగయ్య, ఆలే రాకేష్, సుభాష్, ఇర్షాద్, పారామెడికల్ సిబ్బంది రఫీ యుద్దీన్, డాక్టర్ సురేందర్, హెడ్ నర్సులు వసంత, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని దశలవారీగా అభివృద్ధి పరుస్తా

- చైర్మన్ కాంటేకార్ మధుమోహన్.

మహేశ్వరం, ఆగస్టు 14 నిజం, న్యూస్ ప్రతినిధి తుక్కుగూడ మున్సిపాలిటీ దశలవారీగా అభివృద్ధి పదంలో నడిపిస్తానని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. బుధవారం రావిరాలలో రేణుక ఎల్లమ్మ కమాన్ నుండి అమ్మవారి ఆలయం వరకు రూపాయలు రెండు లక్షలతో రోడ్డు మరమ్మతుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూర్యగిరి ఎల్లమ్మ బోనాల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు. ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతి ఏటా నిర్వహించే బోనాలకు పాలకవర్గం ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

అక్షితకు అండగా ఉప్పల ట్రస్ట్

మాడ్గుల ఆగస్టు 14(నిజం చెప్తాం): కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన 4 సంవత్సరాల చిన్నారి అక్షిత పుట్టుకతో మూగ అమ్మాయి ప్రస్తుతం వైద్యశాలలో చికిత్స పొందుతునాది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చిన్నారి అక్షిత చికిత్స నిమిత్తం వైద్య ఖర్చులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఉ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్టు ద్వారా 15,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతు భవిష్యత్తులో చిన్నారి అక్షిత చదువుకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చిన్నారి అక్షిత కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తిరుమణి శ్రీశైలం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్ యాదవ్, బిఆర్ఎస్ కల్వకుర్తి అధ్యక్షుడు దారముని గణేష్,సిద్ధ గొని నరేష్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, నాగరాజు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

కలుపు మొక్కల నివారణ మందు పిచికారి

కేశంపేట ఆగస్టు 14 (నిజం చెపపుతాం)కేశంపేట మండల పరిధిలో వేములనర్వ గ్రామపంచాయతీ లో ఈ మాసంలో నిర్వహించే బోనాల పండగ సందర్భంగా గ్రామంలో వివిధ కాలనీలలో విపరీతంగా పెరిగిన కలుపు మొక్కల నివారణ కొరకు నేడు గ్రామపంచాయతీ మొత్తం కలుపు నివారణ మందును స్వంత ఖర్చులతో పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అయిన ఖర్చు 25000 ,యువకులు సొంత ఖర్చులతో గ్రామంలో అన్ని కాలనీలలో పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఆనంద్ రెడ్డి, కృష్ణ ,శ్రీశైలం, గిరి, దయ్యాల నరసింహ,మురళీ,శ్రీకాంత్ శ్రీను,రాఘవేందర్, గ్రామ కారోబర్ ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

- పౌర సరఫరాల శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డిటి మాచన రఘునందన్..

మాడ్గుల ఆగస్టు 14 నిజం చెపు తాం): కాసేపట్లో త్రివర్ణ పథకాన్ని ఎగురవేస్తాం జణ గణ మన అధినాయక.. జయహే..అని గొంతెత్తి,ముక్త కంఠంతో..జాతీయ భావాన్ని,మన కంఠ శోషగా త్రివర్ణం రెపరెపలకు సమున్నత గౌరవంతో సెల్యూట్ ..సమర్పిస్తాం.ఈ పంద్రాగస్టు పండుగ నాడు చేసే జెండా వందనానికి, గణ తంత్ర దినోత్సవం నాడు చేసే జెండా వందనానికి సాంకేతికంగా తేడాలు ఉన్నాయని,ఆ విషయం తెలుసుకోవడానికి ఆసక్తి కరంగా ఉన్న పలు విషయాలు ..సామాజిక స్పృహ తో విధులు నిర్వర్తించే అధికారి పౌర సరఫరాల శాఖ ఎన్ ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ "నిజం"తో పంచుకున్నారు."మాచన"మాటల్లోనే..పంద్రాగస్టు,రిపబ్లిక్ డే లు ఆయా సందర్భాల్లో జెండా వందనం వ్యత్యాసాలు వాటి వివరాలు.వీధి వీధి నా.. అధికార..అనధికార పౌరుల సమక్షంలో..గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుతాం.తల ఎత్తి..నుదుట అరచేత్తో సలాం.. పెడతాం.ఓ మహోన్నత మువ్వన్నెల జెండాకు వందనం సగర్వంగా సమర్పిస్తాం.త్రివర్ణ పతాకంకుజై హిందొ్ద్ హింద్ అంటు.. సమున్నత గౌరవ భావంతో..జాతీయ గీతం ఆలకించి, ఆలపించి సెల్యూట్ చేస్తాం.ఐతే..స్వతంత్ర దినోత్సవం నాడు జెండా ఎగరవేయడానికి, అలాగే జనవరి 26 నాడు జెండా ఆవిష్కరించడానికి తేడా ఏంటో తెలుసా..ఆగస్టు 15, 1947న స్వేచ్ఛావాయువులు పీల్చుతు భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అందుకే, ప్రతి ఏటా ఈ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.ఈ తేదీన దేశవ్యాప్తంగా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా.. ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఆగస్టు

15న దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం.ఆగస్టు 15న జెండా ఎగరవేయడానికి.. జనవరి 26న జెండా ఆవిష్కరించడానికి మధ్య చిన్న తేడా ఉంది. ఆ తేడా ఏమిటో తెలుసా?!ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఆగస్ట్ 15 రోజున, జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన వేలాడదీస్తారు బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతు మన దేశ జెండాను పైకి ఎగురవేశారు.స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు.ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు.జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో స్తంభానికి వేలాడదీసి పైకి లాగకుండా విప్పుతారు.ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు. ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు. గమనిక: ఇక్కడ జనవరి 26 నాడు జెండాను అప్పటికే కర్ర/పోల్ కి పైన కట్టి ఉంచుతాము కనుక ఆగస్ట్ 15 లాగా జెండాను కింది నుండి పైకి లాగము.దేశ పౌరుల ప్రతినిధి,భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జండా ఎగురవేయడానికి.. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు.అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు.దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు. అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే..స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను ఎగురవేస్తారుగణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే ..స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగురవేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది.గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాజ్‌పథ్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు.(కొంత మందికి సైతం తెలిసి ఉండకపోవచ్చు).జెండా పండుగ పై అవగాహన కల్పించడం మన బాధ్యత. ముఖ్యంగా విద్యార్థులకు తెలియాలి.

విజయవాడ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలి

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు.

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్.

మహేశ్వరం, ఆగస్టు 14 నిజం, న్యూస్ ప్రతినిధి:విజయవాడలో నెలకొల్పిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి రక్షణ కల్పించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడా రం వినయ్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 8న 125 వ అడుగుల అంబేద్కర్ విగ్రహం పై దాడి జరిగిన ఇంతవరకు విచారణ ప్రారంభించలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. అధికార పార్టీ కుట్రలో భాగంగానే విగ్రహం పై దాడి జరిగినట్లు అనుమానిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ శిలాఫలకంపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పేరు తొలగించాలనుకుంటే అధికారికంగా నిర్ణయం తీసుకొని అధికారులతో ఆ పని చేయాలి కానీ, ఈ విధంగా దుండగులతో దొంగ చాటుగా ధ్వంసం చేయడం ఏమైనా చర్య అని వారు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం విజయవాడ నడిబొడ్డున 165 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేశంలోని ఒక ఐకానిక్ ప్రదేశంగా తీర్చిదిద్దారని వారు ప్రశంసించారు. ఇప్పుడున్న ప్రభుత్వం హర్షించేది పోయి ధ్వంసం చేయడం ఏమిటని ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వారు అనుమానం వ్యక్తపరిచారు. విధ్వంసం వెనుక టిడిపి ప్రభుత్వం హస్తమున్నట్లు ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ చర్యల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఒక రాజ్యాంగ నిర్మాతపై ఇలాంటి విధ్వంసకర చర్యలకు పాల్పడితే చంద్రబాబు నాయుడు గాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గాని ఇంతవరకు నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు ధ్వజమెత్తారు. ఇది బరితెగింపు చర్యగా వారు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం వారి ప్రభుత్వానికి పతనం వారే కొని తెచ్చుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ ఈ పిరికి పందల చర్యల పట్ల తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నారు అని వారు అన్నారు. ఇంత భారీ విగ్రహానికి అవమానం జరిగితే పోలీసు అధికారులు, చట్టాలు ఏం చేస్తున్నాయని వారు ప్రశ్నించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని ఇప్పటికైనా ప్రభుత్వం దోషులను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. జరిగిన ఘటనపై సిట్టింగ్ జడ్జి చే విచారణ చేపట్టాలని వారు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇలాగే ప్రేక్షక పాత్ర వహిస్తే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న దళిత సంఘాలతో పెద్ద ఎత్తున చలో విజయవాడకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బెగరి రాజు, ప్రమోద్, పుణ్య భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఇస్రో సైంటిస్టులకు అవార్డు ప్రధానం

మహేశ్వరం, ఆగస్టు 14 నిజం, న్యూస్ ప్రతినిధి:భారతీయ అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ ఇస్రో ఏర్పాటులో కీలకపాత్ర వహించారని ఐఏఎస్ (ర్) మాజీ వైస్ ఛాన్సలర్ ఆర్ జి యు కె టి బసర్ డాక్టర్ ఎ.అశోక్ అన్నారు .ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలోని ఇస్రో శాస్త్రవేత్తలు పాల్గొన్న కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు .ఈ సందర్భంగా కేరళలోని త్రివేంద్రంలోని ఐ.ఎస్.ఆర్.ఓ శాస్త్రవేత్తలు డాక్టర్ బి ప్రదీప్ కుమార్, డాక్టర్ పి శ్రీలత తో పాటు ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ప్రొఫెసర్ సి చంద్రశేఖర్, ప్రొఫెసర్ పి. నవీన్ కుమార్ లకు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ మెమోరియల్ అవార్డు 20 24 ను తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు ప్రముఖ తెలంగాణ హైకోర్టు న్యాయవాది గద్దగూటి ఎట్టయ్య ను శాలువా, పూలమాల మరియు జ్ఞాపికతో సైంటిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి రామకృష్ణ కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ప్రజలకు అందుబాటులో భారత్ గ్యాస్ ఏజెన్సీ..

- ఇస్నాపూర్ లో భారత్ గ్యాస్ ఏజెన్సీని ప్రారంభించిన ప్రముఖులు..

పటాన్ చెరు ఆగస్టు14 (నిజం చెపుతాం)ఇస్నాపూర్ గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే నిమిత్తం భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎస్.ఎస్ ఎంటర్ప్రైజెస్ బుధవారం ఇస్నాపూర్ కేంద్రంగా ప్రారంభించారు. అన్ని గ్యాస్ ఏజెన్సీ లతో పాటు భారత్ గ్యాస్ ఏజెన్సీ తమ వినియోగదారుల చెంతకే చేరాలన్న ఉద్దేశంతో ఇస్నాపూర్ ప్రాంతంలో ఏజెన్సీని ప్రారంభించినట్లు తెలిపారు. నూతనంగా భారత్ గ్యాస్ కనెక్షన్ పొందాలనుకునే వినియోగదారులు పద్మారావు నగర్ కాలనీలోని పెట్రోల్ బంక్ వెనకాల ఉన్న తమ ప్రధాన కార్యాలయంలో సంప్రదించవచ్చని ఈ సందర్భంగా భారత్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం ప్రకటించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ డి నిర్మల జయప్రకాశ్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్, ఇస్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం, ఇస్నాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, ఇంద్రకరణ్ ఎస్ఐ విజయ్ గౌడ్, మనోజ్ రెడ్డి , ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- బిఆర్ఎస్ నాయకులు సియల్ శ్రీనివాస్ యాదవ్..

మాడ్గుల ఆగస్టు 14 (నిజం చెపుతాం): తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామానికి చెందిన దర్జీ వీరప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు.విషయం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్ర నరోత్తమ్ రెడ్డి ద్వారా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తెలుసుకొని బాధిత కుటుంబానికి నరత్తమ్ రెడ్డి ద్వారా 3000 రూపాయలు, ఆ గ్రామ బిఆర్ ఎస్ కమిటీ తరపున 3000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎర్ర జనార్దన్ రెడ్డి,బత్తుల బాల కుమార్ గౌడ్, మండల గిరిబాబు,బత్తుల రమేష్ గౌడ్,పసునూరి బ్రహ్మచారి, బత్తుల శేఖర్ గౌడ్,ఉదరి పర్వతాలుయాదవ్,బాదేపల్లి శేఖర్ గౌడ్, మద్దూరి శ్రీనివాస్,నీల కంటి శేఖర్, యాదిలాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కో-ఆపరేటివ్ డిప్లొమా కోర్సులు

మహేశ్వరం, ఆగస్టు 14 నిజం, న్యూస్ ప్రతినిధి: నేను ఎమ్మె గణేష్ తండ్రి పేరు రాజమల్లయ్య రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం పి ఎ సి యస్ నందు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే క్రమం లో హ్యూమన్ రిసోర్స్ పాలసీ ప్రకారం గా తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ నందు కో-ఆపరేటివ్ డిప్లొమా కోర్సు పూర్తి చేయాలి. నేను 8 వ బ్యాచ్ లో అప్లై చేసి సీటు పొంది క్లాసులకు 3-6-2024 నుండి క్లాసులకు హైదరాబాద్ లో హాజరవుతూ షెడ్యూల్ ప్రకారం గా 14-8-2024 నుండి 22-8-2024 వరకు రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం పి ఎ సి యస్ నందు ప్రాజెక్టు రిపోర్టు రాయడానికి నేను హాజరై ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న గారు గారు ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాసి నాలెడ్జ్ సంపాదించి, తిరిగి క్లాస్ ల లో అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయుటకు వచ్చాను . ఇందులో సొసైటీ నిబంధనల ప్రకారం గా చేసిన వ్యాపారాలు , చేస్తున్న వ్యాపారాలు , భవిష్యత్తు కార్యాచరణ మొదలగు అంశాలపై స్వల్ప కాల వ్యవధి లో నేను చూసి , చదివి , అర్థం చేసుకుని , మారుతున్న కాలానికి అనుగుణంగా ఇప్పుడు కంప్యూటర్ కాలం లో వ్యాపారాలు చేస్తున్న తోటి వ్యాపార సంస్థల తో పోటీ పడి ఎలా సంఘాన్ని నడుపుకోవాలో , సమిష్టి కృషి , సమిష్టి బాధ్యత , సమిష్టి నిర్ణయాల వల్ల కలిగే ప్రయోజనాలు , తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు , సమయస్ఫూర్తి తో తీసుకోవాల్సిన చర్యలపై కొంత అవగాహన చేసాను , డిపార్ట్మెంట్ ఆఫీసర్ ల నిర్దేశకాలను పాటిస్తూ ఆఫీసు పై సభ్యులకు అందరికీ సరైన సర్వీస్ , ఎప్పటికప్పుడు సమీక్షలు విశ్లేషణలు చేసుకుని ముందుకు కొన సాగాలని తెలిపాను . నేను కూడా సహకార సంఘ మెరుగైన అభివృద్ధి కి సంబంధించిన కొన్ని సలహాలు , సూచనలు , ఇచ్చాను . కావున ప్రిన్సిపాల్ గారి నిర్దేశం ప్రకారం గా నాకు ఇచ్చిన డాటా కు నేను సొసైటీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను .

హర్ ఘర్ తిరంగా...

గండిపేట్, ఆగస్టు 14 (నిజం చెపుతాం): పంద్రాగస్టు పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బిజెపి నాయకులు దేవర వంశీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గుడిమల్కాపూర్ లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కులుసుంపుర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జెండాలను పంచిపెట్టి తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నామ యాదగిరి, శ్రీకాంత్ సాగర్, ముఖేష్ సాగర్, రక్షిత్ సాగర్, దేవర విద్య సాగర్, రఘు గౌడ్ స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

టేకులపల్లి ఆగష్టు 14(నిజం చెబుతాం న్యూస్) విద్యార్థులు చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని బోడు ఎస్ఐ పి శ్రీకాంత్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. బుధవారం బోడు హైస్కూల్‌లో విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లు వదిలేయాలని, తల్లిదండ్రుల మాటలను వినాలని , మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జగన్ మాట్లాడారు. విద్యార్థులు చిన్న వయస్సునుంచే మంచి అలవాట్లలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బర్లగూడెం రహదారికి మరమ్మత్తులు

టేకులపల్లి ఆగష్టు 14 (నిజం చెబుతాం న్యూస్)మండలంలోని కొప్పురాయి నుండి బర్లగూడెం వరకు రహదారి మరమత్తు చేయించాలని బర్లగూడెం జంగాలపల్లి గ్రామస్తులు ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్యను విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే గురువారం కొప్పురాయి నుండి బర్లగూడెం వరకు మరమ్మతులను చేయించారు. మరమ్మత్తుల పనులను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మోకాళ్ళ పోషాలు, ఇది గణేష్, భూక్య సర్దార్, బానోతు రవి, భూక్య చందర్ సింగ్, మోహన్, చింత కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పై వెంటనే స్పందించిన. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం ఆగస్టు 14 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశోక్ నగర్ కొత్త కాలనీ నుంచి ప్రజలు తమ సమస్యలు పై ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కలిసి వారి సమస్యలను తెలిపారు.గోదావరి పట్టి తగ్గిన తర్వాత బ్లీచింగ్ చేయలేదు మరియు విపరీతమైన దోమలు, విషపురుగులు తిరుగుతున్నాయని ఎమ్మెల్యేతెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుసంబంధిత అధికారులతో మాట్లాడి ఇమీడియట్లిగా అక్కడ బ్లీచింగ్ చెల్లి,దోమల మందు స్ప్రే చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

600 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్

- పార్టీ కడువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డిలు

సూర్యాపేట్ జిల్లా ఆగస్టు 14 నిజం చెపుతా%శీ% న్యూస్ సూర్యాపేట: చివ్వెంల మండల పరిధిలోని మోదిన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన 600 మంది కార్యకర్తలతో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి లు పార్టీ కడువా కాప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. అంతకుముందు మోది పురం నుండి నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిల్ పై భారీ ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ యువత ఉన్నత చదువులు చదివిన వారికి పెద్ద పీట వేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో ఎంతోమంది యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రోత్సాహించాలని గుర్తు చేశారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. పార్టీలో పాత నాయకులను ఐక్యం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన సగర ప్రసాద్కు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యువత భారీగా సభ్యత్వాలు తీసుకొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయం భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, చత్రు నాయక్, నాయకులు కొడితల వెంకన్న, బోళ్ల రమణమ్మ, మస్తాన్, కన్నం జానయ్య, ఎల్లా చారి, చెరుకు సుధాకర్, చీమ వీరయ్య, చీమ సుధాకర్, భూక్య సైదా, పరిసయ్య, చిన్న వెంకన్న, శాంతి, నాగరాణి తో తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలలో వ్యాపిస్తున్న విష జ్వరాలను అరికట్టండి

టేకులపల్లి ఆగష్టు 14 (నిజం చెబుతాం న్యూస్) గ్రామాలలో వ్యాపిస్తున్న విష జ్వరాలను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,, టేకులపల్లి మండలంలో వైరల్ జ్వరాలతో వందలాది మంది మంచం ఎక్కారన్నారు . నడవలేని స్థితన్నారు . జాయింట్ పెయిన్స్ ఏ నిత్యావసర పనులు కూడా చేసుకోలేని పరిస్థితిలో వున్నారన్నారు .ప్రభుత్వం, ఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్ శాఖల నిర్లక్ష్యం, నిధుల లేమితో తగిన చర్యలు చేపట్టక పోవడమే దీనికి కారణమన్నారు . గ్రామాలలో, దోమలు విపరీతంగా పెరిగి ఈ వ్యాధులు వస్తున్నాయన్నారు. దోమల నివారణ జరిగిందని ప్రభుత్వాలు చెప్పిన మాటలు వట్టి కబుర్లు అని ఈ జ్వరాల లెక్కలే తెలియజేస్తున్నాయన్నారు అన్ని గ్రామాల్లో, వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయించాలన్నారు. ఆయిల్ బాల్స్ తయారుచేసి నీరు నిల్వ ప్రాంతాలలో వదలాలన్నారు . పీహెచ్సీలన్ని ఈ పనికి తక్షణమే పూనుకోవాలన్నారు శానిటేషన్ వర్క్ ను యుద్ధప్రాతిపదికగా చేయించాలన్నారు . దీనికి గాను గ్రామ పంచాయితీలకు అత్యవసరంగా విధులు విడుదలచేయాలన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయితీలకు పాత బాకీలే విడుదల చేయక, పనులు చేయించిన వారు అరరి గోస పడుతున్నారన్నారు . ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలను సాపుచేయాలన్నారు . నీరు నిల్వవుండే ప్రాంతాలను లేకుండా చేయాలన్నారు . తగిన మందులు, గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టి అందించాలన్నారు . వృద్ధాప్యంలో వున్న వారికి భోజన వసతి ఏర్పాటు చేయాలన్నారు . దోమ తెరలను విరివిగా అందించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, జిల్లా నాయకులు గుగులోతు రామచందర్, పి వై ఎల్ జిల్లా నాయకులు కోడెం రవి తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి కార్యదర్శి సూదిని రామిరెడ్డి

మాడ్గుల ఆగస్టు 14 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన గజ్జె నరసింహ(పోలీస్) ఆకస్మికంగా ఇటీవల మృతి చెందాడు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతు అదే గ్రామానికి చెందిన మెట్టు వెంకటయ్య గౌడ్ ఇటీవల హైదరాబాదులోని ఓ వైద్యశాలలో చికిత్స పొంది మాడ్గులలోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు.ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న టీపీసీసీ కార్యదర్శి సూదిని రామిరెడ్డి బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఈ

ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి సేవలు అభినందనీయం

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్న్యూ హఫీజ్ పేట్ 14 ఆగస్టు బుధవారము (నిజం చెపుతాం న్యూస్)–రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ అబిడ్స్: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చేస్తున్న సామాజిక సేవ, న్యాయ సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయమని తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ గారు పేర్కొన్నారు .బుధవారం అబిడ్స్ లోని హొటల్ రీగల్లో 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ చైర్మన్ మారుపాక సతీష్ కుమార్ సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ గారు , ప్రముఖ సైకాలజిస్ట్, హిప్నో థెరపిస్ట్ డాక్టర్ పద్మ కమలాకర్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు ఎంతగానో కృషి చేస్తున్నారని అభినందించారు. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో కొన్ని వేల మంది ఎన్నో ప్రాంతాల్లో మంచి సేవా కార్యక్రమాలు చేయడం, ప్రతి ఒక్కరూ సమాజానికి మంచి చేయాలని ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. స్వాతంత్ర్యం అంటే ప్రతి ఒక్కరూ ఎటువంటి పక్ష పాతం లేకుండా స్వేచ్ఛగా జీవించడం, ఇతరులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జీవించడం ముఖ్యం అన్నారు. డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ లో నే విజయం ఉందన్నారు. కొప్పుల విజయ్ కుమార్ గారు, మరియు అన్నీ జిల్లాల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఇంతవరకు ఎక్కడా లేని విధంగా ఇంతటి విశేష జన వాహిని మధ్య రాజ్యాంగం బద్దమైన లీగల్ సమావేశాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గృహ నిర్బంధం, వేధింపులు, బాలకార్మికుల నివారణకు కృషి చేయడం, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం, అంటరానితనం నిషేదించడం, మహిళలు, చిన్నపిల్లలు అక్రమ రవాణా ను అరికట్టడం, బ్రూణ హత్యలు జరగకుండా చూడడం ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు కొప్పుల విజయ్ కుమార్ సలహాలు, సూచనలతో అలాగే నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, నేషనల్ బోర్డు కమిటీ మెంబెర్ డా. మార్గం విజయ్ పటేల్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్ లు ఎంతోమంది భాదితులకు న్యాయ సహాయం అందించి ఆదర్శంగా నిలబడడం జరిగిందన్నారు. అనంతరం డా కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నీ రాష్ట్రాల్లో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సేవలను విస్తరింప చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనకు మనమందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలు దక్కాలన్నారు. మన హక్కులను మనము అడిగే ముందు మన భాద్యతలు కూడా తెలుసుకోవాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే చట్టభద్ధంగా మేము కేసులను జాతీయ మానవ హక్కుల కమీషన్ లో దాఖలు చేస్తామని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలను అందించిన వారిని ప్రోత్సాహస్తూ వారికి నేషనల్ అచీవర్స్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తద్రి గౌడ్, రాష్ట్ర డైరెక్టర్ బి. సుధాకర్, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పి. రాజేశ్వరి, ప్రెసిడెంట్ నవ్య శ్రీ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ కె. మధుకర్, ఆర్ టి. ఐ సెల్ చైర్మన్ నారాయణ, ఫ్యామిలీ డిస్ప్యూట్ మరియు ప్రీవెన్షన్ సెల్ చైర్మన్ ఎం. రాజా గౌడ్, కర్నూల్ జిల్లా మహిళా విభాగం చైర్మన్. డా. అంబడీపూడి మారుతి, మాక్బుల్ జాన్ , భవాని, సతీష్, హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ వి.గౌతమ్ రెడ్డి, హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎం. డి. బసీరుద్దిన, శేరిలింగంపల్లి నియోజకవర్గం ట్రెజరర్ ఎం. డి. గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల కార్మిక భవన్ లో మీడియా సమావేశం..

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 14(నిజం చెబుతాము) ఏఐటీయూసీ కార్మిక భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో మున్సిపల్ కార్మిక సమస్యల పైన మాట్లాడడం జరిగింది.11 వ పి ఆర్సి ప్రకారం ఏరియాస్ వేతనాలు 5 నెలలవి వెంటనే వేములవాడ, సిరిసిల్ల మున్సిపల్ కార్మికులకు అందించాలని కొరదమైనది.గౌరవ సుప్రీంకోర్టు చెప్పిన. విదంగా కనీస వేతనం 26 వేలు ఇస్తూ,కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ప్రమాదభిమా 25 లక్షలు ఇవ్వాలని, ఐడి కార్డులు,హెల్త్ కార్డులు,ఇవ్వాలని వారాంతపు సెలవు దశల వారీగా పూర్తి రోజును సెలవుగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు,ఏఐటీయూసీ. జిల్లా అధ్యక్షులు. అజ్జ.వేణు,నర్సింగోజి.మారుతి తదితరులు. పాల్గొన్నారు.

ఫిరోజ్ నగర్ మాజీ ఉప సర్పంచ్ యాతం అంజమ్మ విగ్రహావిష్కరణ

- నివాళులర్పించిన పలువురు నాయకులు గ్రామస్తులు..

మాడ్గుల ఆగస్టు 14 (నిజం చెపుతాం) మాడ్గుల మండలంలోని ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ యాతం అంజమ్మ గత సంవత్సరం మృతి చెందగా బుధవారం సంవత్సరికం సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆమె విగ్రహాన్ని భర్త యాతం జంగయ్య యాదవ్,కుమారుడు కూతుర్లతో పాటు పలువురు నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు అంజమ్మ అందరితో కలుపుగోలుగా ఉండేదని ఉప సర్పంచ్ గా ఆమె ప్రజల పక్షాన నిలిచిందని పదవి కాలం పూర్తి చేసుకోకుండానే మృతి చెందడం బాధాకరమని అన్నారు.ఈవిగ్రహావిష్కరణలో సింగిల్ విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జంగయ్య, రేవంత్ మిత్రమండలి మండల అధ్యక్షులు భాస్కర్, తిరుమలాచారి, చిత్రకారుడు బోదాస్ వెంకటరమణ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫలించిన న్యాయ వాదుల దీక్షలు

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 14, (నిజం చెపుతాం) గత 14 రోజులుగా న్యాయ వాదులు న్యాయ స్థాన ఉత్తర్వుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు వైఖరి పై పోరాటం చేయగా బుధవారము జిల్లా న్యాయ మూర్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ శ్రీ చంద్రయ్య, ఇద్దరు డిఎస్పి ల ఆధ్వర్యంలో న్యాయవాదులతో చర్చలు కోర్ట్ ఆవరణలో జరగగా న్యాయ వాదులు పెట్టిన డిమాండ్లను పోలీసు వారు అంగీకరించి నందున దీక్షలు వీరమన చేసి సోమవారం నుండి విధులకు హాజరు కావడానికి న్యాయ వాద సంఘం వేములవాడ, సిరిసిల్ల అధ్యక్షుల సమక్షంలో నిర్ణయం తీసుకోవడమైనది. ఈ సందర్భంగా సిరిసిల్ల, వేములవాడ అధ్యక్షులు దోర్నాల సంజీవరెడ్డి , గుడిసె సదానందం మాట్లాడుతూ గత14 రోజులుగా కక్షిదారులు కామన్ ప్రజలు ఏవైతే ఇబ్బందులకు గురవుతున్నారో వాటి గురించి న్యాయ వాదులు ఫైట్ ఫర్ సివిల్ రైట్స్ చేసి విజయం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ న్యాయ వాదులు భాస్కర్ రెడ్డి, వసంతం, రవీందర్ రావు, నాగుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శులు వెంకటి, రజనీకాంత్ తదితర సీనియర్, జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం గోధుమలు పట్టుకున్న ఉప్పల్ పోలీసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,(నిజం న్యూస్)ఉప్పల్: డివిజన్ ఇండస్ట్రియల్ ఏరియా రామంతాపూర్ అజంతా హొటల్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున ఎస్ఐ నరేందర్ బిసి-2 సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వాహన అనుమానస్పదంగా వస్తుండగా దానిని తనిఖీ చేయగా వాహనంలో 54 బస్తాలు(24 బస్తాల పీడీఎఫ్ బియ్యం, 30 బస్తాల గోధుమలు)పట్టుకున్నారు. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం రెహమాన్ అనే వ్యక్తి రామంతపూర్ లో ఒక రూమ్ అద్దెకు తీసుకోని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతోనే పీడీఎస్ బియ్యం,గోధుమలను పేద ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి కెసిఆర్ నగర్ నుంచి అశోక్ లేలాండ్ వాహనంలో రెహమాన్ దగ్గర పనిచేస్తున్న రౌషన్ కుమార్(19), మున్సి ముఖియా(42), మాద్రి ముకియ(40), చుడాన్ ముకియ(50)ఈ నలుగురు వ్యక్తుల ద్వారా అబ్దుల్లాపూర్ మెట్ పౌర్ట్రీఫారం శివార్లలోకి తరలిస్తుండగా ఉప్పల్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుంచి నుంచి 24 బస్తాల పీడీఎస్ బియ్యం, 30 బస్తాల గోధుమలు, అశోక్ లేలాండ్ వాహనం, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అన్నారు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడికార్డ్ ల పంపిణి

చందుర్తి ఆగస్టు 14(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా పాఠశాలలో చేరిన 6 వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవాసమితి మల్యాల వారు ప్రధానోపాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర ఆధ్వర్యంలో టై, బెల్ట్, ఐడికార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవ సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో చేరిన ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా టై,బెల్ట్, ఐడికార్డ్ లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అమర్ నాథ్, రవీందర్, తిరుపతి, లావణ్య, స్వర్ణలత, మమత లావణ్య స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు పాటి సుధాకర్, పంచెరుపుల దివ్యసాగర్, దుర్గెట్టి రాజు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.